శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:—చాల ముఖ్యమైన విషయం. మూడు అడ్జర్న మెంట్ మోషన్ యిచ్చాము. అవి వచ్చినాయో లేదో తెలియదు. ఏమి డెసిషన్ తీసుకొన్నారో చెప్పండి.

Mr. Deputy Speaker:—If it is allowed it will come up. I cannot admit on the floor of the House. According to the procedure I will have to admit. If they are allowed it will be heard.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:—కవీసం చెప్పండి. రెండు నిముషాలు టైమ్ యివ్వండి.

Mr. Deputy Speaker:—I cannot allow that. I cannot allow all these things on the floor of the House. When they are to pass the Secretary, Speaker or the Deputy Speaker, whoever is concerned I cannot form a new convention.

Sri R. Sathyanarayana Raju :—Only two minutes Sir.

Mr Deputy Speaker:—They have been disallowed. We cannot go that way.

Sri R. Satyanarayana Raju:—Regarding murder Sir.

Mr. Deputy Speaker:—It does not relate to recent occurrence.

Sri R. Satyanarayana Raj3:—Please admit under 74.

Mr. Deputy Speaeer;—If you give notice under 74, we can see. You give a separate notice.

Sri M. Manik Rao:—Being a member of this House I want one more information from the Chair, Sir. There is a serious allegation against some of the Ministers on a matter in the court. I am not going into details. The ministers are continuing in this House. I am a lay man. This is a technical thing. Sri Thakur V. Hariprasad is the Chairman of the Welfare Fund.

Mr. Dephty Speaker:—It does not concern me.

Sri M. Manik Rao:—I am not going into details or merits. But I want to know.

Sri M. Manik Rao;—Can the Minister continue in this House? The police have already taken action.

Mr. Deputy Speaker:—Mr. Manik Rao, there is general debate on the Governor's Address and then you can raise any point of information.

Sri M. Manik .Rao;—I have got more important subjects for that. Because I read in the papers, I want to know whether the Minis.er can continue in this House? As a layman I want to know from the Chair.

Mr. Deputy Speaker; – I cannot answer that.

Sri M. Manik Rao:—Whatever your impression is you can give your own idea; guide us; can the Minister continue? The Ministers take the oath that they are loyal to the Constitution and all that; the Government has already taken action.

Mr. Deputy Speaker;—You take an opportunity and speak; you are not serious; you have given notice of it; you can speak on this in the general discussion on the budget.

Sri M. Manik Rao:—I want clarification.

Mr. Deputy Speaker:—I have given my clarification. He (the Minister) is privileged to continue.

Sri M. Manik Rao:—I have given you my own understanding; it is unique in the whole world and in India; the same Government is taking action against the Minister.

Mr. Deputy Speaker:—By repeating the same thing, the answer will not differ.

శ్రీ పి.హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్ష, అడ్జర్న్‌మెంట్ మోషన్స్ గురించి తమరు చెలవిచ్చారు. ఎమ్.జి.ఒస్ సమ్మె గురించి ఎడ్జర్న్‌మెంట్ మోషన్ తమ దృష్టికి వచ్చింది. ఏదయినా ఎడ్జర్న్‌మెంట్ మోషన్ వచ్చినప్పుడు, ఏమి జరుగుతూ వుండేదంటే-

దానియొక్క ప్రాముఖ్యతను కనిపెట్టి, అధ్యక్షులవారు, వందర్భుద్ధిగా, దానిపైన కొంత చర్చ జరగడానికి, కనీసం చెప్పుకొనడానికి అవకాశం కల్పించి, ఆ తరువాత వారి నిర్ణయ మేమిటో చెప్పేవారు. తమరు చెప్పినట్లుగా, ప్రతి ఎడ్జర్న్‌మెంట్ మోషన్ త్రోపివేసే పద్ధతి అది కాదు; ఎన్.జి.ఒల సమ్మె జరిగినది. దానిగూర్చి ఎడ్జర్న్‌మెంట్ మోషన్ తమకు వచ్చినది. దానిపైన సభ్యులు చెప్పుకొనడానికి అవకాశం యివ్వాలని నేను మనవి జేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—దానిని డిసెలవ్ చేయడం జరిగింది. ఆ విషయాన్ని జనరల్ డిస్కషన్ సమయంలో సభ్యులు చెప్పడానికి అవకాశం వుంది.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:—మీరు డిసెలవ్ చేసేముందు, రూల్ - 68 ప్రకారం, మేము చెప్పుకొనడానికి అవకాశం వుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మీరు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చారు. దానిపై స్పీకర్‌గారి ఎండార్సుమెంటు వుంది. వాడేమని నిర్ణయించారంటే— "The question of criticising the attitude of the Government towards the N-G.Os. in settling their dispute cannot form the subject matter of adjournment motion"

The Speaker has himself given the ruling and I cannot go back on it. Since it does not relate to particular specific matter of recent occurrence, it can as well be raised by the Member during the discussion on the Governor's Address or general discussion on the budget. This is what the Speaker has endorsed.

(At this stage, many Members were seen standing. including Sri R. Mahananda)

Mr. Deputy Speaker:—How can I answer everybody? What the Speaker has endorsed, I have read out.

శ్రీ ఆర్. మహానంద:—ఇది చాలా ముఖ్యమైన విషయం. మేము ఆ సమయంలో ఎన్నో యిబ్బందులకు గురికావడం జరిగింది. అనేక విషయాలకు సంబంధించి మా నియోజకవర్గాలలో ప్రజలకు ఏమీ చెప్పుకోలేని పరిస్థితులలో మేము చిక్కుకొనడం జరిగింది. ఇది చాలా ముఖ్యమైన విషయం. దీనిని అధ్యక్షులవారు ఎలవ్ చేయవలసిన అవసరమున్నదని మనవిజేస్తున్నాము. ఇది నిత్యకర్తవ్యానికి సంబంధించిన విషయం.

Mr. Deputy Speaker:—That is the Speaker's decision which I have read out to you. I cannot go back on it.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట):—అధ్యక్ష, ఇందులో వున్న విషయమేమంటే- ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌పై స్పీకర్‌గారు రూలింగ్ యిచ్చిన తరువాత, దానిని తీసుకొనకూడదని చెప్పడమనే అభిప్రాయం సభ్యులలో వున్నదని మేము అనుకోవడం లేదు. స్పీకర్‌గారి రూలింగ్ ఫైనల్. కాని, మనం కొన్ని కన్వెన్షన్స్‌ను పాటిస్తున్నాం. ఫలానా వారు యిచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఫలానా తేదీన వస్తుందని చెప్పినప్పుడు దానికోసంగా

ఫలానా వారు యిచ్చిన యితర ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ విషయంలో కూడా ఫలానాది ఎలవ్ చేయబడుతున్నది, ఫలానాది డిసెలవ్ చేయబడుతున్నది అని తమరు గనుక మాకు ఆ యిన్‌ఫర్‌యేషన్ మాకు వరసగా యిక్కడ యిచ్చే స్తే యింత చర్చకు యిప్పుడు అవకాశం వుండేది కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—ఇంతవరకు అటువంటి సంప్రదాయం పెట్టుకోలేదు.

శ్రీ జి. లచ్చన్న:—ఉన్నది. అది పడుస్తున్నది. ఆ ఇన్‌ఫర్‌మేషన్ యివ్వక పోవడంవలననే మా ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఏమైనదని సభ్యులు అడగవలసి వస్తున్నది. చాలా ఆర్జెంటు మాటర్‌కు సంబంధించి ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యివ్వడం జరుగుతుంది. వెంటనే అసెంబ్లీ ప్రొసీడింగ్సును ఆపి, యీ విషయాన్నిగూర్చి చర్చించాలని, దీనికంత కిటి ప్రాముఖ్యమున్నదని తెలిపే మోషన్ యిది. అందువలన, దానిని గూర్చి తరువాత తెలుపుతాం అని అంటే దాని అబ్జెక్టే చెడిపోతుంది. అందువలన, తమకు వచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ అన్నింటిని గూర్చీ తమరు యిక్కడ సెలవిస్తే సభ్యులకు తెలుస్తుంది; వుపయోగకరంగా వుంటుంది.

Sri C.V.K. Rao:—I want to read the rule.

Mr. Deputy Speaker:—It has been examined under the rules.

Sri C.V.K. Rao:—Under Rule 63, I have given notice of an adjournment motion. That is a very important matter of Government employees being killed by the Government itself. It is a very serious matter. If Yahya Khan is killing anybody, we are protesting. If our own people kill our own people we have to protest much more in this House. On the very first day, you were good enough to tell me that it will be considered.

Mr. Deputy Speaker:—'I will consider', I said; I did not say 'I have allowed it' or 'Your application will be considered'. It has been considered and disallowed.

Sri C.V.K. Rao.—There is nothing wrong in the adjournment motion that is given by me. Under Rule 66 you have disallowed it.

Mr. Deputy Speaker:—It has been converted as call attention notice.

Sri C.V.K. Rao:—That means, you have disallowed it under this provision? Is it not? Therefore, you are giving a ruling that it has to be taken up as Call Attention notice. But, under Rule 66 I have got a right to speak out what it is; then you can give a ruling.

Mr. Deputy Speaker:—No.

Sri C.V.K. Rao:—I am reading the Rule 66...I have given notice under Rule 63 and you were good enough to admit it in your

Chamber. You did not say 'No'. Under Rule 66 if you have disallowed it or if you have transferred it to come under Rule 73, that means you have disallowed it. I will read the first proviso to Rule 66:

"Provided that the Speaker may, if necessary, hear the member concerned before refusing his consent under Rule 62 or holding the motion as not being in order;

Under Rule 62 you are holding the question as not being in order and so it can be taken up as a Call Attention motion.

Mr. Deputy Speaker: I will read out the endorsement to you

Sri C.V.K. Rao:—I cannot say that you cannot read out; you read out my notice and then also the endorsement.

Mr. Deputy Speaker;— The Speaker has written, "admitted under Rule 73."

(Sri R. Satyanarayana Raju was seen standing)

He has clubbed all the three and admitted them under Rule 73.

Sri C.V.K. Rao:-What is the difference between this and that?

Mr. Deputy Speaker:—I do not know.

Sri G. Rajaram:—This question of allowing or disallowing the adjournment motion is a very important matter of procedure.

(శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు:—ఎన్. జి. ఓ. లకు సంబంధించి యిచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్ విషయమై పైవల్‌గా తేల్చినారా?

Mr. Deputy Speaker:—I have read out the endorsement which has been given by the Speaker.

(శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు:—మరల వోటీసు ఇస్తారు. ఆ విధంగా తమరే తీసుకోవచ్చును.

Mr Deputy Speaker:—I cannot go beyond the procedure that is followed hitherto.

(శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు:—ఇక్కడ ఆమలులో వున్న ప్రొసీజరు గురించే చెబుతున్నాను, ఎలా చేయకున్నా చదివి—

(శ్రీ జి. లచ్చన్న:—ఎన్.జి వోల సమస్య చాలా సీరియస్ అయది. ఒక గంట పైం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—మీరు వ్రాసి పంపితే బి.ఎ.సిలో ఆలోచించవచ్చు.

Sri G. Rajaram:—I was bringing to your notice that if a Member gives a notice of adjournment motion under Rule 63, there are various courses to be followed. Firstly, the practice has been that if the Member concerned and the Speaker both agree to convert

it into a Call Attention notice under Rule 73, it used to be disposed of like that. Otherwise, any notice of adjournment motion given by any Member must necessarily be disposed of under Rule 66.

Mr. Deputy Speaker: - It is at the discretion of the Speaker. Rule 66 is very clear in the matter of disposing of adjournment motions.

Sri G. Rajaram: - It cannot be arbitrary. The rule is very clear; it cannot be arbitrary; for rejection, you will have to go through it; I will read the rule.

Mr. Deputy Speaker: - According to Rule 62, '.....a motion for an adjournment of the business of the Assembly for the purpose of discussing a definite matter of urgent public importance may be made with the consent of the Speaker.' The Speaker has not given the consent.

Sri G. Rajaram:—Yes, Sir. If you do not give the consent, what will the position? According to the first proviso of Rule 66, 'the speaker may, if necessary, hear the member concerned before refusing his consent under Rule 62 or holding the motion as not being in order.'

Mr, Deputy Speaker:—It is 'Provided that the Speaker may...' It is his discretion. It is clear.

Sri G. Rajaram :- The discretion must be used very judiciously.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:—డిస్క్రిషన్ ఉన్నప్పటికి గతంలో చదవడానికి పర్మిషన్ ఇవ్వడం, తరువాత డెసిషన్ ఇచ్చే సాంప్రదాయం వుంది.

Sri N. Ramachandra Reddy:— Practice and tradision also is there. But that is not being followed.

Mr. Deputy Speaker:—Some of the adjournment motions which he wants to be admitted, it is very difficult to be admitted. He wanted the question of admissibility to be heard; he brought it to my notice.

Sri G. Rajaram :—There is another proviso to the rule; Provided further that where the Speaker has refused his consent under Rule 62 or is of opinion that the motion proposed to be discussed is not in order, he may, if he thinks it necessary, read the notice of motion and state the reasons for refusing consent or holding the motion as not being in order. That you may also add.

Mr. Deputy Speaker:—Please note the words 'he may'.

Sri G. Rajaram:—'May' means 'Shall'.

శ్రీ జి. లచ్చన్న:—ఆ మాటలు ఛేర్ గౌరవం కోపం చేర్చబడ్డాయి.

శ్రీ జి. రాజారాం:—ఎడ్జర్న్ మెంట్ మోషను ఇచ్చినప్పుడు శాసనసభలో చదవడం జరగాలి. జరుగవలసిందే.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ఇప్పటివరకు జరుగలేదు.

శ్రీ జి. రాజారాం:—జరుగవలసిందే. సాంప్రదాయం వుంది.

Mr. Deputy Speaker:—Speaker has used his discretion.

Sri G. Rajaram:—You con't use.

Sri N. Ramachandra Reddy:—That has been the tradition-not the rules position.

Mr. Deputy Speaker:—Not all.

Sri N. Ramachandra Ceddy:—There is a convention also in all the cases.

Sri G. Rajaram:—You will have to adopt the procedure.

Mr. Deputy Speaker: –You can't make it binding. You will have to change the rules.

Sri G. Rajaram:—The rules position is very clear.

Mr. Deputy Speaker:—As I understand, it is not.

Sri G. Rajaram:—The words 'he may' mean 'he shall'. You can't use your discretion arbitrarily.

Sri A. Madhava Rao:—There are two points. What is meant by 'recent occurrence'? What happened before the Assembly comes under that category and if it is important it amount..... (Continued interruptions) Let me have my say. This is a point of order. The rule says 'Subject to the provisions of these rules.....' Therefore, the Speaker is also bound by the rules. It says: "...a motion for an adjournment of the business of the Assembly for the purpose of discussing a definite matter of urgent public importance may be made with the consent of the Speaker. What are the restrictions? It shall be 'restricted to a specific matter of recent occurrence'. If it is not a matter of recent occurrence, then alone he can reject, and not otherwise.

Mr. Deputy Speaker:—There are other conditions also.

Sri A. Madhava Rao:—Let me continue my argument. "subject to the business of the Assembly for the purpose of discussing a definite matter of urgent public importance may be made with the consent of the Speaker." When a consent is to be given and when a consent is not to be given is only confined to the question whether it is a matter of urgent importance. If it is a matter of urgent importance, then the question would come in.

Mr. Deputy Speaker:—Why consent is required then? The

member can say it is a definitely urgent matter and can table the motion.

Sri A. Madhava Rao:—Whether the matter is such as to come under urgent adjournment motion or not, the discretion is with the Speaker. Then, Rule 66 says: "The Speaker, if he gives consent under rule 62 and holds that the motion proposed to be discussed is in order shall, after the questions and before the list of business is entered upon call the member concerned who shall rise in his place and ask for leave to move the adjournment of the Assembly.

Provided that the Speaker may, if necessary, hear the member concerned before refusing his consent under rule 62 or holding the motion as not being in order."

Mr. Deputy Speaker:—That has been hitherto argued.

Sri A. Madhava Rao:—Not the question of arguing, Sir. The question involved is whether a member is entitled to be heard on the floor of the Assembly or not or whether the Speaker can reject the motion in toto from his Chambers

Mr. Deputy Speaker :—He has been doing it. He can do it. It is discretionary.

Sri A. Madhsva Rao :—These rules come into effect only now. We are not concerned with what he can do and what he cannot do. We are only concerned with regard to the rules. These rules provide that if it is an urgent matter of public importance, he is entitled to focus the same on the Assembly.

Mr. Deputy Speaker :—The decision given by the Speaker is perfectly in order.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—స్పీకరుగారు ఇచ్చిన నిర్ణయాలు చాలావరకు ఆర్డరులో వున్నాయి. కాబట్టి ఆ సాంప్రదాయం తమ దృష్టికి తెస్తున్నాము. ఈ సమస్యపై రూల్సుపైన టెక్నికల్ క్లాజులపైన ఆధారపడి నేను వాదించడం లేదు. స్పీకరుగారికి డివ్ క్రిషన్ వుందని ఆంగీకరిస్తున్నాము. కాని పభలో ఎర్జన్సు మెంటుమోషను ఇచ్చిన పత్యుని అభిప్రాయం. మిగతా పక్షాల నాయకుల అభిప్రాయం తీసుకుని తరువాత ఏ నిర్ణయమైనా చేయడమనే సాంప్రదాయం పెట్టారు. వారు ఇక్కడ లేవందువల్ల తమకు ఇబ్బంది వచ్చింది. అంతమాత్రంచేత వారి నిర్ణయానికి భంగం చేస్తున్నట్లు కాదు. ఈ సమస్య ప్రాముఖ్యతను తమరు గుర్తించాలి.

Mr. Deputy Speaker:...I can't go back; I can't reopen the decision of the Speaker.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—వారి డెసిషనే తమ డెసిషనుగా మారవచ్చును. పత్యులు పభాదృష్టికి తీసుకురావడానికి అవకాశం ఇవ్వాలి.

Mr. Deputy Speaker:—You have got enough opportunities. You have got 4 days' time. You have got Budget discussion. If as required by Sri Lachanna. you can have one hour for discussing the problem of N G.Os. You have got several other opportunities. But the decisions given by the Speaker I can't reopen.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—స్పీకరుగారు ఇచ్చిన డెసిషను రివోక్ చేయాలని అడగడం లేదు. రీకన్సిడర్ చేయాలని అనడం లేదు. ఆ మోషను చదివి ఏ రూలింగ్ ఇచ్చారో చెబితే సాటిస్‌పై అయేవారం

(శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:—అదైనా చదవాలి కదా.

Mr. Deputy Speaker:— There are a number adjournment motions. If every motion is allowed to be raised, then it becomes difficult.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మిమ్ములను ప్రెస్ చేయడం లేదు. రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇది ఇంపార్టెంట్ ఇస్యూ కనుక అన్‌వోటీస్డుగా పోవడానికి మాకు ఇష్టం లేక, ఎడ్జర్న్‌మెంటు మోషనుగా ఎలా చేయడానికి మీకు ఇష్టంలేక ఇటువంటి పరిస్థితిలో వున్నాం. ఈ మోషను వచ్చింది, స్పీకరు ఈ విధంగా రూలింగ్ ఇచ్చారు కనుక రూలు 74 క్రింద తీసుకుంటున్నామంటే సరిపోయేది.

Mr. Deputy Speaker:—Shall we have this tomorrow ?

Some Hon. Members:—It may be disposed of today.

Sri G. Venkat Reddy:—The hon. Speaker has already disallowed the motion that is given notice of by the Oopposition Members. (Interruption: What is the motion?) From the discussion, as I understand, the first point to be taken into consideration when an adjournment motion is given notice of is if there is a prima facie case.

Mr. Deputy Speaker:—One member has given notice. That member has been informed that it is disallowed. Other members are asking 'what is disallowed?' They would like to hear. That is exactly what I am able to understand from the members.

(Interruptions from Opposition Members)

Sri R. Mahananda:—It is not a matter between the member and the Speaker.

Mr. Deputy Speaker:—The House wants to know the contents of the motions, and the endorsements thereon made by the Hon. Speaker.

Sri G. Venkata Reddy:—There is no provision as such in the rules.

Mr. Deputy Speaker:—As an adjustment, he has made a request, and I have agreed to read out the contents.

Sri G. Venkata Reddy:—Are we going to deviate from the Rules passed by the House or are we going to follow the procedure laid down in the Rules ?

Mr. Deputy Speaker:—As you say, there is no rule; but there is also no prohibition or bar. The Chair is not debarred from reading out for the benefit of the members. Hon. Speaker has given his decision on the motions. Members want to know, what are the adjournment motions given notices of—their contents, and what is the endorsement made by the Hon. Speaker That is all. There will be no discussion or debate. Now I will read out the adjournment motions, and the Speaker's endorsements.

ADJOURNMET MOTIONS (Disallowed)

re :–STRIKE BY THE N.G.G OS.

Mr. Deputy Speaker:— This motion is given notice of by Sri R. Satyanarayana Raju, Sri N. Raghava Reddy and Sri Mohd. Rajab Ali. It is dated 17–7–1971. It read thus:

"The brutal and unprovoked firing on peaceful N.G.Os. who were on strike at Tirupathi on May 12, 1971 is a grave matter of importance. The Government, instead of acceding to the demand of N G.Os., started to suppress the agitation by Police force. The firing by Police is so grave and serious that one State Government employee and another T.T.D. Transport worker namely Sri Kutumba Rao and Sri Badri Narayana died due to bullet injuries. Hence this motion.

The motion given notice of Sri C V.K. Rao, Sri S Vemayya and Sri A Madhava Rao, read as follows:

"I give 'notice of an adjournment motion under Rule 64 of Procedure of Business of the Andhra Pradesh Legislative Assembly which reads as hereunder:

Whereas 4½ lakhs of Government employees, municipal staff workers, school teachers and Panchayat Raj employees and others have : undertaken a strike from 12–4–1971 for their legitimate demands;

Whereas the strike has been disciplined, orderly and extremely peaceful;

the Government in a vindictive, repressive, violent manner, resorted to police firing at Tirupathi on 12–5–1971 killing two employees and a citizen with the object of mercilessly suppressing the strike, and create panic and terror by police Raj.

Thereby not only the democratic legitimate rights and living of the people are jeopardised but the human life is endangered by dictatorial violent methods.

It has become a definite matter of urgent public importance having occurred before this Session were to meet. It has become imperative for adjournment of this Assembly for purpose of discussing this issue by the Assembly''.

The order on this is: 'Admitted under Rule 73'.

Sri A. Venkatr Reddy:—I raise a point of order. Is this the procedure to be followed, Sir?

Mr. Deputy Speaker:—I have already said. As an adjustment, I have agreed to read out the contents of the motions and the Speaker's endorsements.

Sri A Venkata Reddy: - I would like to point out that the procedure to be followe.....

Mr. Deputy Speaker:—You cannot reopen now. I have already said that for the information of the House, I will read out the contents of the motions of adjournment and the orders of the Speaker there on.

Sri A. Venkata Reddy:—When a matter has been admitted under Rule 73, there is no need to read out the motion in the Assembly. That is my submission.

Mr. Deputy Speaker:—There is nothing to debar also.

Sri A. Venkata Reddy:—You are going to create a procedent which has to be followed in future. When the motion is admitted under Rule 73 or 74, the motion need not be read out.

Mr. Deputy Speaker:—I have already said that I will read out the motions and the endorsements there on.

This is the adjournment motion given notice of on 18-7-1971 by Sri Mohd. Rajab Ali. It reads as follows:

> "Non-payment of salaries to the N.G.Os. and others during the period of N.G.Os. Strike is causing havoc to the families of N.G.Os. The State Government is vindictive in not giving the salaries to its employees. Moreover, every State Government in our country adjusted strike days towards their leave and paid wages. But attitude adopted by our State is not congenial for maintaining smooth relations with them. Moreover, it is anti-working class attitude; it is causing suffering and hardships to the employees".

The adjournment motion given notice of by Sri Poola Subbaiah, Sri R. Mahanda, Sri Janga Reddy, Sri Raghava Reddy and Sri K. Muniswamy, reads as follows:

> "The historic fifty six day long strike of the N.G.G.Os. is unprecedented in the history of N.G.G·Os. struggle in the State. The non-compliance of the important demands is a

serious mtitter and this is causing anxiety in the minds of the employees in the State and the reflection of which are bound to reflect in the administration of the State at large. This is a matter of public and definite importance."

The endorsement of Hon. Speaker on these is as follows:

"The question of criticising the attitude of the Government towards the N.G.Os. in settling their dispute cannot form subject matter of an adjournment motion, since it does not relate to any specific matter of recent occurrence. It can as well be raised by the members either during discussion on Governor's address or general discussion on budget".

This endorsement is dated 19-7-1971.

re :—LOOTING OF PROPERTIES IN MALLEPALLI AND MUTHAPURAM

Mr. Deputy Speaker :—The next adjournment motion given notice of by Sri R. Satyanarayana Raju, Sri N. Raghava Reddy and Sri Md. Rajab Ali, is dated 18-7-1971, and it reads as follows: "80 goondas under leadership of Ellampalli Ramachandraiah sarpanch of Gattusingaram village, Khammam Taluk and District attacked the families indiscriminately in Mallepalli and Muthapuram and looted properties belonging to number of families. In Mallepalli village houses of poor people were looted from 10 A.M. to 4 P.M. In the evening these goondas went to Muthapuram village and set fire to Sri Talluri Veeraiah's house resulting in the death of his wife and son. This is deliberate murder of persons belonging to Marxist party, local police did help only to the goondas at the time of looting. Hence it is a grave matter of urgent public importance".

Hon. Speaker's endorsement on this is as under:

"Disallowed as it does not relate to any urgent matter of recent occurrence".

re :—INCREASE OF RATE UNIT OF ELECTRICITY FOR AGRICULTURAL PURPOSES

Mr. Deputy Speaker :—"The Andhra Pradesh State Electricity Board, Hyderabad, has increased the rate per unit power supply for agricultural purpose (lift irrigation) from 0.12 p. to 0.15 p. and this will come into force from 21-7-71 onwards. The increased rate per unit power is effecting all the agriculturists (under lift irrigation) in the State. The agriculturists are preparing for a strike and that will effect the food production. The matter is of a very serious nature."

This has been admitted under Rule 73.

Sri G. Sivayya :—There is no point in admitting it under Rule 73 and wasting the time of the House. The Government propose to collect it from 21-7-71. You may as well straightaway disallow it instead of admitting it under Rule 73. When I specifically stated that Government had decided to increase the rate of power supply from tomorrow onwards, what is the point in converting it into some other motion

Mr. Deputy Speaker :—You are going back on your own decision. You wanted me to read out the motion and give the ruling.

Sri G. Sivayya :—I would have been happy if it were rejected.

re :—ALLEGED MISAPPROPRIATION OF THE FUNDS OF THE A. P. WELFARE FUND

Mr. Deputy Speaker:—The motion given notice of by Sri A. Madan Mohan reads :—

"Sri Thakur V. Hari Prasad, ex-Hony. Secretary of the A.P. Welfare Fund was kept under judicial custody for the misappropriation of the funds of the Welfare Fund. When he was produced in the Court he has deposed in the public Court that he was only a functionary to implement the directives of the Executive Committee and that he should not be held responsible for the alleged crimes. From the deposition of the ex-Hony. Secretary, it could be inferred that the Office bearers of the A.P. Welfare Fund are equally responsible for the misappropriation of the monies of the Fund. I therefore request an adjournment motion be allowed as it is a matter of urgent public importance.

This has been disallowed as it does not relate to any urgent matter of recent occurrence. Moreover it is sub judice.

BUSINESS OF THE HOUSE

(Interruptions from Members)

Sri N. Ramachandra Reddy:—I am raising not only a point of national importance but also of world importance. The Bangla Desh issue has been and would be there for quite sometime. Instead of making a policy statement, only a word has been mentioned there: "Our State will readily offer whatever assistance the Central Government may need from us to meet the situation". Is the Government going to come up with a specific resolution on this matter? Some of the communal parties have passed resolutions that it is against the national interests to help the people of Bangla Desh. Inspite of that, are the Government going to keep mum?

Mr. Deputy Speaker:—You may raise it when the Leader of the House is here.

Sri N. Ramachandra Reddy:— At least this sentence is derogatory.

Mr. Deputy Speaker:—Why not send a resolution and let the House discuss it?

Sri N. Ramachandra Reddy:—Government will say that they would bring in the resolution. Why not the Government bring in a resolution?

Sri Vavilala Gopalakrishnayya:— I have already sent a resolution.

Sri N. Ramachandra Reddy:—There is no difference of opinion on this matter. Some of the Communal parties have passed resolutions supporting the Pakistan Government.....

(Pause)

(Smt. J. Eswaribai rose in her place)

శ్రీమతి ఈశ్వరీబాయి:—అధ్యక్ష, ఇప్పుడే నాకు రెండు టెలిగ్రామ్సు వచ్చినాయి. శ్రీశైలం ప్రాజెక్టునుండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—రేపు తీసుకొందాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—మరి రేపు అంటే, ఇప్పుడు రెండు టెలిగ్రామ్సు వచ్చినాయి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:—రేపు చదవండి. దాన్ని గురించి అడ్జర్న్‌మెంటు మోషన్ కూడ వచ్చిందట, రేపు తీసుకొందాము.

శ్రీ పూల సుబ్బయ్య:—వాళ్ళను రేపు తీసివేస్తారు. తీసివేయకుండా మొదట అసి వేసి తరువాత ఆలోచించవచ్చు.

Mr. Deputy Speaker:—All those telegrams can be read out tomorrow.

Sri Subbayya:—Sir, all our effort is to draw the attention of the Government.

Mr. Deputy Speaker:—I am just requesting that it could be done tomorrow.

శ్రీ బి. నిరంజనరావు:—అధ్యక్ష, కృష్ణాడెల్టాలో పంటకు నీరు ఇవ్వటంలేదని నాకు రెండు ట్రంక్ టెలిఫోన్‌కాల్స్, టెలిగ్రామ్స్ వచ్చాయి. ఆ విషయంలో అక్కడ అందోళనగా వుంది.

Mr. Deputy Speaker:—When he comes here you can raise it tomorrow.

Sri Vavilala Gopalakrishnayya:—I rise on a point of order. అధ్యక్ష, తమరు చదివిన ఫస్ట్ నోటిఫికేషన్‌లో ఒక ఎనౌన్స్‌మెంట్ ఇచ్చారు. అందులో — Somebody has to place it on the Table of the House. Nobody has placed it. అది ఇందులో లేదు.

"A copy of the Governor's Address shall be laid on the table."

Mr. Deputy Speaker:—I think it is too technical.

Sri Vavilala Gopalakrishnayya:—Governor's speech itself is technical. Discussion on it is also technical and everything is technical.

Mr. Deputy Speaker: - Copies are supplied to you.

Sri Vavilala Gopalakrishnayya:—No, they said it is laid on the Table.

Mr. Deputy Speaker: -Members were there and they were given the copies.

Sri Vavilala Gopalakrishnayya:—We cannot discuss anything which is not laid on the Table. We did not meet in the Assembly; we met together on that day.

Mr. Deputy Speaker:—Who has to place it on the Table? Governor?

Sri Vavilala Gopalakrishnayya:—I do not know. The wording is "A copy of the Governor's Address shall be laid on the Table."

Mr. Deputy Speaker:—It has been laid. He came and read out to you.

Sri Vavilala Gopalakrishnayya:—No The procedure in the Parliament is, immediately after the Rasthrapathi's speech was over, the Rajya Sabha and Lok Sabha meet and the Speaker says—"Copy is placed on the Table."

Mr. Deputy Speaker:—Literally you may be true.

Sri Vavilala Gopalakrishnayya :— It was the intention of including that sentence.

Mr. Deputy Speaker:—Let us see it from next time.

శ్రీ జి. వెంకటరెడ్డి:—రూల్సులో బోత్ హవుసెస్‌కు గవర్నర్ అడ్రస్ చేస్తారని క్లియర్‌గా వుంది.

Sri Vavilala Gopalakrishnayya:—I have no dispute with Mr. Venkata Reddy. We met together and we did not sit in sessions. We have met and Address was made.

Mr. Deputy Speaker:—We shall keep this in view in future. Now there is a condolence motion.

CONDOLENCE MOTIONS

re: DEMISE OF SRI PANTAM KAMARAJU, M.L.A.

Sri J. V. Narasing Rao:—Sir I move:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Pantam Kamaraju, Member, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of bereaved family."

Mr. Deputy Speaker:—Motion moved.

శ్రీ జె. వి. నరసింగరావు:—అధ్యక్షా, పంతం కామరాజుగారు 1932 నుంచి ప్రజాసేవలో నిమగ్నమై వున్నారు. అప్పుడు తాలూకాబోర్డు ప్రెసిడెంట్‌గా వున్నారు. ఎంతో కాలం జిల్లాబోర్డు మెంబర్‌గా వున్నారు. వారు ప్రజాహిత కార్యక్రమాలలో ఎంతో నిస్వార్థసేవచేసిన వ్యక్తులు. ఈసారి వారు అసెంబ్లీకి ఎన్నికైనప్పటినుంచి వారి ఆరోగ్యము బాగుండలేకపోయినప్పటికీ అకస్మాత్తుగా వారు 16 మే న పరమపదించారు. వారి మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ-యీ సంతాప తీర్మానాన్ని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—పంతం కామరాజుగారు ఆకస్మాత్తుగా చనిపోవటం చాలా విచారకరమైన విషయం. ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ నా వైపునుంచి, నా పార్టీ వైపునుంచి వారి కుటుంబానికి మా సానుభూతి తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న:—పంతం కామరాజుగారు ఉత్సాహవంతులు, యువకులు, నాకు వారితో 5 సంవత్సరాలనుంచి పరిచయం వుంది. వారు చాలా పట్టుదల కలిగిన వ్యక్తి. వారు యవ్వనదశలో ఆకస్మికంగా మరణించటం దురదృష్టకరమైన విషయం. వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో నేను, స్వతంత్రపార్టీ పూర్తిగా ఏకీభవిస్తూ బలపరుస్తున్నాను.

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, కీర్తిశేషులు పంతం కామరాజుగారు పరమపదించినందుకు విచారం ప్రకటిస్తూ మన ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మేము మా పార్టీ తరపున బలపరుస్తూ, పంతం కామరాజుగారి కుటుంబానికి మా సానుభూతి ప్రకటిస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య:—అధ్యక్షా, మిత్రులు కామరాజుగారు అకాల ఆకస్మిక మరణానికి గురికావటం అన్నది చాలా విషాదకరమైన విషయము. మన ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ కామరాజుగారి ఆత్మకు శాంతి కలుగజేయాలని నేను భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:—పంతం కామరాజుగారి మరణానికి సభానాయకులు

ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో ఏకీభవస్తూ నా తరపున, మా పార్టీ తరపున కామరాజు గారి కుటుంబానికి మా సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్ష, పంతం కామరాజుగారు మన సహచరులు. వారు తూర్పుగోదావరిజిల్లాకు చెందినవారు. ఉగ్గంపేట నియోజకవర్గంనుంచి ఎన్నికైనారు. వారు చాలా వృద్ధులుకూడ కాదు. ప్రభుత్వం వారి ఆరోగ్యం ఎడం కొంచెం శ్రద్ధతీసుకొని వుండవలసినది. వారు గుండెజబ్బుతో బాధపడుతూ వచ్చారు.

శ్రీ జె. వి. నరసింగరావు:—వారి వయసు 64 సం.లు.

శ్రీ సి. వి. కె. రావు:—64 సం.లు పెద్ద వయస్సు కాదు, వీరి గుండెజబ్బును గురించి ప్రభుత్వపార్టీ శాసనసభ్యులే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ప్రత్యేకంగా వారికి ట్రీట్ మెంట్ చేసే డాక్టర్ను ట్రాన్స్‌ఫర్ చేయవద్దని కోరారు. ఆ వంగతి నాతో కూడ చెప్పారు. వారి మరణంపట్ల సంతాపం ప్రకటిస్తూ ఉపముఖ్యమంత్రిగారు తీసుకువచ్చిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—మన ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను నా పార్టీ తరపున బలపరుస్తూ కామరాజుగారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నాను.

శ్రీ డి. వెంకటేశం:—అధ్యక్ష, సభానాయకులు ప్రవేశపెట్టిన యీ సంతాప తీర్మానంతో ఏకీభవిస్తున్నాను. పంతం కామరాజుగారు 67 వ సం లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా యీ శాసనసభకు ఎన్నికై వచ్చారు. అప్పుడు వారితో మేమందరం చేరి పీపుల్స్ డెమాక్రటిక్ పార్టి ఏర్పాటు చేసుకోవటం జరిగింది. వారు అసెంబ్లీకి వచ్చిన ప్రతిరోజూ మాతో కలిసి చాలా ఆప్యాయతతో మాట్లాడుతూ వుండేవారు. వారు అకాలమరణానికి గురౌతారని ఎవరూ అనుకోలేదు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నాను.

శ్రీ ఎన్. సూర్యనారాయణమూర్తి:—అధ్యక్ష, మిత్రులు పంతం కామరాజుగారి అకాల మరణానికి నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను. వారు చదువు సంస్కారం కలిగిన వ్యక్తి. నిరాడంబరజీవి. ప్రజాసేవ ఎడల అత్యంత ఆసక్తి వుండి అనేక పదవులలో వుండి సేవచేసిన వ్యక్తి. వారి అకాల మరణానికి నా సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి తమద్వారా నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు:—అధ్యక్ష, శ్రీ పంతం కామరాజుగారు మేము అంతా 67 వ సంవత్సరంలో పీపుల్స్ డెమాక్రటిక్ పార్టిలో సభ్యులుగా వున్నాము. వారు చాలా పెద్ద మనిషి. మొట్టమొదటినుండి రాజకీయాలలో ఒక విధమైనటువంటి స్టాండర్డు కేరక్టర్ మెయిన్‌టెయిన్‌చేసిన వ్యక్తి. ఆయన కాలేజీలో బి.ఎ. చదువుతున్నప్పుడే-ఆక్కడి తాలూకాలో వచ్చినటువంటి రాజకీయ చైతన్యంలో వీరిని చదువు మానిపించి తీసుకువచ్చి తాలూకాబోర్డు ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవటం జరిగింది. వీరు మొట్ట

మొదట జస్టిస్‌పార్టీలో వుంటూ వచ్చారు. రాజకీయంగా వచ్చినటువంటి అభిప్రాయబేధాల తోటి దేశంలో పార్టీలు మార్చటానికి ఇష్టపడక వారు 20 సం.లు రాజకీయాలకు దూరంగా వుంటూ, రైతులకు సేవచేస్తూ వచ్చారు. వారు మేన్ ఆఫ్ కేరక్టర్‌గా వుంటూ వచ్చారు. 65 లో తప్పనిసరి పరిస్థితిలో వారు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికై "రైతులకు సేవచేయాలి; రైతులకు ఏదో విధంగా ప్రభుత్వంనుంచి తగు మేలు చేకూర్చి వారి కష్టాలను నివృత్తి చేయాలి" అని ఎంతో యాతన పడుతూ వుండేవారు. అటువంటి మిత్రులు అనుకోకుండా అకాల మరణం పొందటం తూర్పుగోదావరి జిల్లాలో వున్నటువ టి రైతాంగానికి తీరని లోటని మనవిచేస్తున్నాను. సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. మాధవరావు:—మాన్ ఆఫ్ కారెక్టర్ లోటు అయిన ఈ రోజులలో కారెక్టర్‌తో రాజకీయ జీవితాన్ని నడిపినటువంటి వ్యక్తి రాలిపోవడం శోచనీయమైన విషయం. రాష్ట్ర శాసనసభలో యిట్లా రాలిపోతూ వున్నందువల్ల శాసనసభకే లోటు ఏర్పడుతున్నది. May his soul rest in peace.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్ష, మనతోపాటు రే నంవత్సరాల మంచి కలిసి వున్నారు. వారు ఆకస్మికంగా మరణం చెందడం చాల విషాదంగా వున్నది. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బ పరుస్తున్నాను.

Sri T. V. Raghavulu (Gopalapuram):—Sir, I beg to associate myself with the sentiments expressed by the mover of the Reselution. Mr. Pantam Kamaraju is a very dear friend of mine. We were in the M.L.A. Quarters. In his conversation he has given the impression to one and all that he is a man of very few words, a man of integrity and character. He has devoted to the well being of the good of the public at large. He has been a very staunch worker, a worker having courage of conviction in whatever he does or whatever he says. May his soul rest in peace and I request that my feelings of condolence may also be conveyed to the beredved family.

Mr. Deputy Speaker:—I rise to support the Motion moved by the Deputy Chief Minister and join with the sentiment expressed by the Members. In memory of him may I request you to stand for a minute.

(All the Members stood for a minute in silence)

Mr. Deputy Speaker:—The question is:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Pantam Kamaraju, Member, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The Motion was adopted nem con all the Members standing.

re: DEMISE OF SRI V. S. K. KRISHNA YACHENDRA FORMER MEMBER

Mr. Deputy Speaker:—I regret to inform the House the demise of Sri V. S. K. Krishna Yachendra, former Member of the Madras Legislative Assembly. I request the Deputy Chief Minister to move the Condolence Motion.

Sri J. V. Narasinga Rao:—Sir, I beg to move:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri V. S. K. Krishna Yachendra, former Member of the Madras Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Deputy Speaker:—Motion moved.

శ్రీ జె. వి. నరసింగరావు:—అధ్యక్ష, శ్రీ యాచేంద్రగారు, వెంకటగిరిరాజాగారు. వారు చాల కాలం జస్టిస్ పార్టీలో చాల ప్రధానపాత్ర వహించారు. మద్రాసు శాసనసభలో సభ్యులుగా వున్నారు. కౌన్సిల్‌లో సభ్యులుగా వున్నారు. నెల్లూరు డిస్ట్రిక్ బోర్డు అధ్యక్షులుగా కూడ చాలకాలం పనిచేశారు. వారు చాల ఉదార స్వభావం గలవారు. ఎన్నో ధానాలు చేశారు. పుణ్య కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎన్నో విద్యా సంస్థలను పోషించారు. కొన్ని వారు స్థాపించారు. నెల్లూరులో ఒక కళాశాల స్థాపించారు. వెంకటగిరిలో స్త్రీలకు, పురుషులకు వేరు వేరు ఉన్నత పాఠశాలలు స్థాపించారు. ఇంకా ఎన్నో చారిటీ హోమ్స్. హాస్పటల్స్ మొదలైనవాటికి కూడ వారు చాల సహాయం చేసిన వ్యక్తి. నిండు వయస్సు వచ్చిన తరువాత 71వ సంవత్సరంలో జూన్ ఒకటవ తేదీన పరమపదించారు. వారి కుటుంబానికి మన సానుభూతి తెలుపుతూ వారికి ఆత్మకు శాంతి కల్పించాలని భగవంతుని ప్రార్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:—అధ్యక్ష, పి. ఎన్. కె. యాచేంద్ర వెంకటగిరి రాజాగారు. వారు చనిపోవడం చాల విచారకరమైన విషయం. వారు ఉన్నత కుటుంబానికి చెందినవారు. 10 సంవత్సరాలనుంచి వారితో నాకు పరిచయం వున్నది. రెండు మూడు సార్లు నా దగ్గరకు కలవడానికి వచ్చినప్పుడు—ఎంత ఉన్నత కుటుంబానికి చెందినప్పటికి వారిలో సమత కనిపించడం ఒక విశేషం అని మనవి చేస్తున్నాను. వారు మనలను విడిచిపెట్టి పోవడం లోటు అని మనవిచేస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న:—అధ్యక్ష, వెంకటగిరి రాజాగారి పేరు ఆంధ్రదేశానికి పరిచయించినంతవరకు తెలియని వారు వుండరు. వారు జస్టిస్ పార్టీ ఉద్యమంలో చాల ప్రముఖ పాత్ర వహించిన పెద్దలలో ఒకరు, డిప్యూటి చీఫ్ మినిస్టర్‌గారు శెలవిచ్చినట్లు విద్వాంసుని. చాల శ్రద్ధ కలిగినటువంటి వ్యక్తి. వారు అనేక సంస్థలకు అనేక రూపాలుగా

దాన ధర్మాలు చేసినారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానమును స్వతంత్రపార్టీ తరపున బలపరుస్తున్నాను

శ్రీ ప్రగడ కోటయ్య:—అధ్యక్షా, డిప్యూటీ చీఫ్ మినిస్టర్‌గారు వివరించిన విధంగా, లచ్చన్నగారు చెప్పిన విధంగా వారు ఉన్నత కుటుంబంలో పుట్టడమే కాకుండా ఆ ప్రాంతాలలో ప్రజలకు సంబంధించిన వివిధ రంగాలలో పనిచేసి పేరు ప్రతిష్టలు సంపాదించిన పెద్దలు. వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని, ప్రార్థిస్తూ, మా పార్టీ తరపున తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:-అధ్యక్షా, డిప్యూటీ చీఫ్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో నా తరపున మా పార్టీ తరపున ఏకీభవిస్తు కృష్ణగారి కుటుంబానికి మా పార్టీ తరపున సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు:—అధ్యక్షా, వెంకటగిరి రాజాగారి మరణం నెల్లూరు జిల్లాకు తీరని లోటు. వారిలో ఆధ్యాత్మిక చింత చాల ఎక్కువగా ఉంటూ ఉండేది. వారు హిందూ ధర్మ సిద్ధాంతాన్ని చిన్న పుస్తకంగా వ్రాస్తే దానిని ప్రభుత్వం వారు ఆమ్ము ఒత్తించలేని పరిస్థితిలో వున్నారు. దానిలో అన్ని విషయాలు కూలంకషముగా చర్చించినటువంటి భక్తులు నెల్లూరులో వి. ఆర్. కాలేజికి, మిగతాచోట్ల వారు చేసిన దానధర్మాలు చెప్పుకోదగిన విషయాలు. వారు సంపూర్ణ వయస్సులో వుండి మరణించడం వల్ల అంత బాధ పడవలసిన అవసరం లేకున్నప్పటికి వారు పోవడం నెల్లూరు జిల్లా రాజకీయ జీవితంలో, నెల్లూరు సమాజ జీవితంలో చాల తీవ్రమైన లోటు ఏర్పడినది. వారి ఆత్మకు శాంతి కలుగుగాక, డిప్యూటి చీఫ్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ తరపున, నేను స్వయంగాను బలపరుస్తున్నాను.

శ్రీ ఎన్. వేమయ్య:—అధ్యక్షా, డిప్యూటి చీఫ్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని యితర మిత్రులు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నాను. వారు మా జిల్లా వాస్తవ్యులు. ఇప్పటివరకు మాన్యుమెంట్‌గా వున్నటువంటి వి. ఆర్. కాలేజి విద్యాధికులను చాలమందిని తయారు చేసినది. వారు జిల్లా బోర్డు అధ్యక్షులుగా వున్నారు. ఇప్పుడున్న పరిస్థితులకంటె అప్పుడు అడ్మినిస్ట్రేషన్ చాల బాగా ఉన్నట్లు పాత రికార్డులు చదివినట్లయితే మనకు అర్థం అవుతుంది. వారికి నా తరపున మా పార్టీ తరపున జోహారులు అర్పిస్తూ వారి కుటుంబానికి మా గాఢ సంతాపం తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద:—అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన యీ సంతాప తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. శ్రీ వెంకటగిరి రాజాగారు, వారు దానధర్మాలకు వేరుపడడమేగాక, యీ జమీందారీ విధానం రద్దు విషయంలో వారు మొదట వ్యతిరేకంగా వున్నారు. '82లో దీనికి వచ్చిన వ్యతిరేకతవల్లనే, అది యావద్భారత దేశానికి ప్రసరింపబడి, జమీందారీ విధానం రద్దు విషయంలో అనేకచోట్ల బ్రహ్మాండమైన విధ్వంసాలు చెలరేగడం జరిగింది. అలాంటి పరిస్థితులలో, వారు అప్పుడు జస్టిస్‌పార్టీలో

వుండి, జమీందారీ విధానం వుండాలని ప్రయత్నం చేసినందువల్లనే, దానిమీద బ్రహ్మాండమైన వుద్యమాలు రావడం, దేశమంతటా ప్రాకిపోవడం జరిగింది. ఈ ఘనత వెంకటగిరికి దక్కుతుంది; ఎందుకంటే-వెంకటగిరి నుండి యీ వుద్యమం బయలుదేరినది. రాజకీయంగా భేదాభిప్రాయాలు వున్నప్పటికి, వారు ఎంతో సౌమ్యంగా, నమ్రతగా వుండేవారు. వచ్చిన వారు ఎవరయినప్పటికి, ఎంతో చక్కగా వాయ వచ్చిన పనిని గూర్చి విచారించేవారు. వారి హయాములో ఎన్నో దానధర్మాలు చేశారు. రెండు మూడు సంవత్సరాలు రైతులు పన్నులు కట్టలేకపోతే, వారు పరిస్థితులను గమనించి, వేల లక్షలరూపాయలు వారు మాఫీ చేసిన సంఘటనలు కూడా వున్నాయి. ప్రభుత్వంవారు యిప్పుడు రైతులను ఏవిధంగా చూస్తున్నారో వేద రైతులనుండి ఏవిధంగా వసూలు చేస్తున్నారో నేను ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. ప్రభుత్వంవారు వెంకటగిరి రాజాగారివంటి వారి విషయంలో సానుభూతి తీర్మానాలు తీసుకురావడమేగాక, వారు అనుసరించిన పద్ధతులను కూడా అనుసరించడానికి ప్రయత్నించినప్పుడే అటువంటివారి ఆత్మకు శాంతి కలుగుతుంది. వారు ఎన్నో దానధర్మాలు చేశారు. కాలేజీలు, అనుపత్రులు, రీడింగ్ రూమ్సు ఇటువంటివన్నీ ఎన్నో వారు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం యిప్పుడు సరియైన దోహదం యిస్తే బాగుంటుంది. వారి హయాంలో పన్ను పదేళ్ళవున్నా వడ్డీ వసూలు చేయలేదు. ఈ ప్రభుత్వం వసూలు చేస్తున్నది. వారు అనుసరించిన పద్ధతులను అనుసరించినప్పుడే వారి ఆత్మకు నిజంగా శాంతి చేకూరుతుందని మనవిజేస్తున్నాను. వారి మరణం మా జిల్లాకు తీరని లోటు. వారు చాలా గొప్పవారు. వారి హయాంలో ఆ ప్రాంతంలో ఎన్నో పనులు జరిగాయి. పదిపదిహేను ఎకరాలకు కూడా చెరువులు త్రవ్వించి నీటి సౌకర్యం కల్పించడం జరిగింది. ప్రభుత్వం తీసుకున్నతరువాత, వాటి మెయిన్‌టెయినెన్స్ చూసేవారే లేకుండాపోయారు. ప్రభుత్వం యీ విధంగా చేస్తున్నది. అందువలన, నేను యీ సందర్భంలో, మీ ద్వారా ప్రభుత్వానికి ప్రత్యేకంగా మనవి జేయదలచుకున్నదేమంటే-నిజంగా గనుక మీరు వారి ఆత్మకు శాంతి కలుగవలయునని అనుకుంటున్నట్లయితే, వారు చేసిన మంచి పనులు చేయండి, వారు ఏర్పాటుచేసిన అనేక కార్యక్రమాలకు సంబంధించి దోహదం కలగజేయండి, అప్పుడే వారి ఆత్మకు శాంతి కలుగుతుందని మనవిజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాలనే భావనరావాలి. ఎవరి విద్యుక్త ధర్మాన్ని వారు అమలు చేయాలి—రాజు మొదలు మంత్రి వరకు, మంత్రి మొదలు డవాలా బంట్రోతు వరకు ఎవరి ధర్మాన్ని వారు అనుసరించినప్పుడే దేశాభివృద్ధి అవుతుంది తప్ప ఉపన్యాసాలవల్ల కాదు. ప్రజల సహకారం లేనిదే ముందుకు పోవడం వుండదు. ప్రజలకు ఇచ్చే సలహాలు అమూల్యంగా ఉండాలి. దేశ ప్రజల సంక్షేమం కోసం మాట్లాడాలి తప్ప నూటికొన్ని అంతైనా ప్రజలను తప్పు మార్గాన్ని పెట్టే పరిస్థితి వచ్చినా ప్రయోజనం వుండదు. ప్రభుత్వాన్ని విమర్శించకూడదని నేను అనను కాని విమర్శించేటప్పుడు కొంచెం ఆలోచించాలి. ధరలు కొంచెం మిన్నుముట్టే పరిస్థితి వచ్చింది. కొంచెం అని నేను అన్నానంటే విశేషార్థం తమకు బోధపడుతుంది. ధరల పెరుగుదలను మనం అరికట్టలేకపోతే పేదలు, మధ్య తరగతి ప్రజానీకం, చిన్న ఉద్యోగులు కుటుంబాలను గడుపుకోలేని స్థితి వస్తుంది. ఈ పాయింటును అర్థం చేసుకునే ఆచరించగలమనే ఉద్దేశంతో గవర్నరుగారు తమ ప్రసంగంలో దీనిని చెప్పలేదని అనుకుంటాను. ధరల అదుపుకు ఏదైనా ప్లాన్ వుందా అంటే మార్గం అన్వేషించే వుండివచ్చునని అనుకుంటాను. నిత్య అవసరం వస్తువులు ప్రజలకు అందుబాటులో వుండేట్లు చేయాలని తమ ద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను. ఒక్కక్కసారి అనుకుంటూంటాను. డెవలప్‌మెంట్ ఎంత, చేమకోవలసింది యెంత, యెంత చేయలేదు అని విచారణ చేస్తుంటాను. విశాఖపట్టణం వద్ద ఉక్కు కర్మాగారం, క్రొత్తగూడెంలో యెరువుల ఫ్యాక్టరీ రాష్ట్ర ప్రభుత్వం వారు తీసుకువచ్చారంటే అంతరాత్మలో అసంచాన్నే కాకుండా ప్రభుత్వాన్ని శ్లాఘించాలనే అనిపిస్తుంటుంది. ఇంకా చేయవలసింది చాలావుంది. ఇతర దేశాల గురించి చెబుతూంటారు కాని నేమమాత్రం కేవలం నా దేశానికే ప్రయారటీ యిస్తాము. ఇతర రాష్ట్రాలు అభివృద్ధి అనాయంటే నేమ ఏకీభవించలేము. నా తల్లిదండ్రుల కంటె ఇతరుల తల్లిదండ్రులు గొప్పవారంటే నేమ ఆమోదించలేము. నా మాతృదేశంలో నా స్వంత రాష్ట్రంలో యెంత దినదినాభివృద్ధిగా ముందుకు పోగలిగాము. ఎంతమంది పేద ప్రజలకు, నిరుద్యోగులకు దిక్కు కల్పించాము. ఎంత హుందాగా ముందుకు పోతున్నామనేది తలచినప్పుడు సగర్వంగా అనిపిస్తుంది. వ్యవస్థలాన్ని నిందించి వరస్థలాన్ని ఆనందించే మనస్తత్వం న్యాయంకాదు అనుకుంటాము. కాము, తన ప్రక్కవున్న వాడు భోజనం చేయాలనే ధర్మనీతి విడనాడితే ప్రమాద స్థాయికి పోతుంది. తనకు తన ప్రక్కవున్న వానికి భోజనం వున్నప్పుడే సోషలిజం వస్తుంది. ఎంగిలి ఆకులతో అన్నం దొరికితే తినాలి అనుకునే కోటానుకోట్ల జనం వున్నారనేది మనం అర్థం చేసుకోవాలి. ఇండ్లలేని వారెంతమంది వున్నారో పరిశీలన చేసుకోవాలి. ఎంతమంది మానాన్ని కప్పుకోడానికి బట్టలు లేని వారున్నారో పరిశీలించాలి. మనం వారికందరికి చేస్తున్నది ఏమిటి? 24 గంటలలో ఒక్క నిమిషమైనా వారిని గురించి ఆలోచిస్తున్నామా? వారికి ఏవిధమైన సహకారం అందించ గలుగుతున్నాము? ఇటువంటి ఆత్మ పరిశీలన అవసరం. భారతదేశంలో పుట్టాం కనుక స్వతంత్ర భారతదేశంలో పుట్టాం కనుక ఇది అవసరం. పూజ్యులైన వరసారెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తూ ఈ అవకాశం నాకు యిచ్చినందుకు అభినందిస్తూ నేమ వెలవు తీసుకుంటున్నాము.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—అధ్యక్ష, గవర్నరుగారి ప్రసంగం ఎదో లాంఛన ప్రాయంగా ప్రసంగం చేయవలసి వుంది కనుక చేసారేమో అనిపిస్తున్నది. ఆ ప్రసంగాన్ని ఓన్న తరువాత అసంతృప్తి, నిరాశ, నిస్పృహ ఇవే కలుగుతున్నాయి. కాని సంతృప్తి అనే మాట ఏ వర్గానికి కలుగుతున్నదో అర్థంకావడం లేదు. అన్నింటికంటె ముఖ్యంగా దేశానికి ప్రధానమైన విపత్తు సంభవించింది. దీని విషయమై ఇక్కడ ప్రాసిన పేరా చూస్తే కేవలం అసంతృప్తి కాక మనస్సుకు చాలా బాధ కలుగుతుంది. మార్చినెలలో బంగ్లాదేశ్ సమస్య వచ్చింది మార్చి నెలనుంచి ఇప్పటివరకు ఎన్నో సంఘటనలు జరిగిన తరువాత ప్రభుత్వం వైపునుంచి ఒక స్టేటుమెంటుతోనైనా ముందుకు వచ్చి కండెమ్ చేయలేదు. ఈ రాష్ట్రంనుంచి ఏమి సహాయం చేయగలుగుతాం అనే దృష్టితో ఆలోచన చేయకపోవడం విచారకరం దేశానికి మధ్యలో ఉన్నాం కనుక బోర్డర్సులో వున్న రాష్ట్రాలు మాత్రమే నేనిని అనుభవించాలి. మధ్యలో ఉన్నాం కనుక బాధలేదనే ధోరణిలో ప్రభుత్వం ఉండడం విచారకరమైన విషయం. అన్ని రాజకీయ పార్టీల నాయకులను పిలిపించి శాసనసభను సమావేశపరచి చర్చ చేసుకోవలసిన అవసరం ఉందా లేదా అని ఆలోచిస్తే బాగుండేది. శాసనసభను పిలవాలి అనుకున్నప్పుడు అందుకు ప్రభుత్వం అంగీకరించలేదు. పిలవలేదు. ఇంతకంటె ఘోరమైన విపత్తు యీ దేశానికి ఏమి వస్తుందని నేను అడుగదలచుకున్నాను. రాజకీయపార్టీల నాయకులనైనా పిలిపించి యీ సందర్భంలో ఏమి చేద్దాం, మన రాష్ట్రంనుంచి షేర్ ఏవిధంగా కంట్రిబ్యూట్ చేయగలుగుతాం అని ప్రభుత్వం ఏమైనా చేసినదా అని అడుగుతున్నాను. అది కూడా చేయలేదు. మనస్సుకు నిజంగా బాధ కలుగుతుంది. మన రాష్ట్రంలోనే కుటతత్వంతో వనిచేసే ఒక పార్టీ మొన్న పాకిస్థాన్‌చేసిన దానిని సపోర్టుచేస్తూ తీర్మానంచేస్తే ప్రభుత్వం గ్రుడ్డిగా వున్నది. ప్రభుత్వము ఇప్పటికైనా కళ్ళు తెరవవలసి వుంటుంది. ఇటువంటి కమ్యూనల్ థోర్నెప్‌ను నిర్దాక్షిణ్యంగా కర్బ్ చేయవలసి వుంది. లేకపోతే దేశానికి వాస్తవంగా ప్రమాదం వచ్చినప్పుడు వెన్నుపోటు పొడవడానికి ప్రయత్నం చేస్తాయా లేదా అని అడుగుతున్నాము. ఈ ధోరణిలో ప్రభుత్వం ఆలోచించినట్లు కనపడదు. Our State readily offer whatever assistance the Central Government may need అన్నారు. ఇంతటి కర్మకాండ జరిగిపోయింది. మార్చి మంచి ఇన్ని వేలు జరిగిపోయిన తరువాత whatever assistance అనే ధోరణిలో ఆలోచిస్తున్నాము. Central Govrenment may need from us అన్నారు. వారు మనలను అడగాలా? మనకు పంపించినది కాదా? ఇతర రాష్ట్రాలలో తీర్మానాలు చేసి వారి శక్త్యానుసారం డబ్బు పంపడానికి సహాయం చేయడానికి ప్రయత్నం చేయలేదా ? అందులో 80 లక్షలమంది శాంతిపాములు మన దేశానికి వచ్చినప్పుడు వారికి పునరావాసం కలిగించాలని కేంద్రప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నప్పుడు యింకా పంప్రదింపులలోనే వుంటూ 5లి షేలే తీసుకుంటాము. అంతవరకే శక్తి వుంది, వారు 5 లక్షలు తీసుకోమన్నారు అని చెప్పి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూంటే యీ సమస్య ఆ విధముగా ఆగి ఉంటుందా అని అడుగుతున్నాము. మనం ఈనాడు శాక్రిఫైస్ చేయవలసిన అవసరం వుంటుంది. ఆ విధముగా మనం చేయకపోతే

దీని ఫలితం కేవలం ఒక మనరాష్ట్రమే కాదు; మొత్తం దేశం అనుభవించవలసిన దుర్గతి వడుతుందని మనవిచేస్తున్నాను. కేంద్రప్రభుత్వం దీనిమీద కొన్ని ఏర్మానాలు చేసినారు. చేసిన తరువాత ఇతర పెద్ద దేశాలు ఏమి అంటాయో అని చూస్తున్నారు. కొంతవరకు చూడడం మంచిదే. కాదనడం లేదు. అన్ని పొలిటికల్ పార్టీలను పిలిచి చర్చించి ఏమి నిర్ణయం తీసుకోవాలో, బంగ్లాదేశ్ రికగ్నయిజ్ చేయవలసిన అవసరం వుందా లేదా ఆలోచించి బంగ్లాదేశ్‌ను ఎంత తొందరగా రికగ్నయిజ్‌చేస్తే అంత తొందరగా సమస్య పరిష్కారం అవుతుంది. లేకపోతే తీవ్రపరిణామాలు సంభవించగలవు. యారోజు పత్రికలో చూశాము. పాకిస్తాన్ భారతదేశంతో యుద్ధము చేయడానికి కూడా సంసిద్ధముగా వున్నట్లు యాహ్మిఖాన్ చెబుతూనే వున్నారు. ఎప్పటికప్పుడు జాగ్రత్తగా వుంటూ ఏ విధముగా ఎదుర్కొనవలెను. మన రాష్ట్రమే కాదు అన్ని రాష్ట్రాలవారు సంఘటిత శక్తిగా ఏర్పడినప్పుడు యీ సమస్యను ఎదుర్కొనడానికి అవకాశం వుంటుంది. దీనిమీద ఎప్పటికప్పుడు క్రొత్త మలుపులు వస్తున్నాయి. చైనా సహాయం చేస్తునట్లు కనిపిస్తున్నది, నిక్సన్ వెళ్ళి చైనాతో సంప్రదింపులు చేసుకోబోతున్నారు. ఇవంతా చూసుకుంటే దీనిలో ఏదో తతంగం యిమిడివుంది. మన దేశంపైన దీని ప్రతిఫలం ప్రభావం యెంతవరకు వుంటుందో ఆలోచన చేయవలసిన అవసరం వుంది. దీని కష్ట నిష్టురాలగురించి ఆలోచించి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలి. నేను జీరో అవర్‌లో మనవి చేసినట్లు ఒక పెద్దపెన్సు గవర్నరు స్పీచిలో వ్రాయడంతో సరిపెట్టుకోకుండా రిజల్యూషను గోపాలకృష్ణయ్యగారు యిచ్చిన దానిని ప్రభుత్వం అడాప్ట్ చేయడానికి సిద్ధముగా వుంటే వదేశి, లేకపోతే ప్రభుత్వమే ఒక రిజల్యూషను పెడితే వారితో సహకరించడానికి సిద్ధముగా వున్నామని మనవి చేస్తున్నాను. ఒక పెంపెన్సు వ్రాయడంతో పరిపోదు. తీవ్ర ఆవశ్యకత్వం కలుగుతుంది. ప్రభుత్వం వెస్ట్ పాకిస్తాన్ చర్యలను కండెమ్న్ చేస్తూ ఒక రిజల్యూషను తెచ్చి చర్చించి ఏ విధముగా మెటీరియల్ పంపగలం, ఏ విధమైన శాక్రిఫైస్ చేయాలి అనే నిర్ణయం తీసుకుని రాష్ట్రం తరపున పంపిస్తే బాగుంటుంది. అంతేగాని ప్లింటర్ గ్రూప్స్ క్రింద వేరు వేరుగా వసూలుచేయడం కాదు. అందులో కొన్ని సంస్థలు దబ్బు మ్రింగేవి కూడా వుంటాయి. అలా కాకుండా యూనిపైడ్‌గా రాష్ట్రమంచి సహాయంచేస్తే బాగుంటుంది అని ప్రత్యేకంగా ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను దీనిపైన ప్రత్యేకంగా రాష్ట్రానికి సంబంధించినంత వరకు తీర్మానం చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అది కాక రెండవ అంశం గవర్నరు ప్రసంగంలో పార్లమెంటరీ యెలక్షన్స్ విషయంలో శాంతియుతంగా జరిగాయని చెప్పినారు. ప్రభుత్వం అనిభముగా అనుకోవచ్చు ప్రభుత్వం ఏ విధముగా దమనవీతి ప్రయోగించిందో ఒకసారి గుండెపైన చేయి వేసుకుని ఆలోచిస్తే వారికే అర్థం అవుతుంది. It is a matter of satisfaction that the recent General Elections to Parliement were conducted peacefully and that the Elections have resulted in the formation of a stable Government at the Centre. అని ఒక పెంపెన్సు వ్రాశాడు. పైగల్ గవర్నమెంటు ఏర్పడినందుకు సంతోషం. ఇందిరా గాంధీగారి ప్రోగ్రెసివ్ పాలసీలవల్ల పీపుల్

యేదయితే వర్డిక్ట్ యిచ్చినారో దానికి హర్షించవలసినదే. మేము కూడా హర్షిస్తున్నాము. దానితోపాటు తెలంగాణా ప్రాంత ప్రజలు ఏమి వర్డిక్ట్ యిచ్చినారో పార్ల మెంటరీ ఎలక్షను రిజల్ట్స్‌లో ఏవిధముగా తీర్పు యిచ్చినారో దీనిలో మెన్షను చేయకపోవడంవల్ల నిరాశ నిస్పృహ కలుగుతున్నది. ప్రయిం మినిస్టరుగారి ఆకర్షణ, వారి పాలసీల ఆకర్షణ, ప్రోగ్రెసివ్ పాలసీల ఆకర్షణవల్ల తక్కిన రాష్ట్రాలలో పెద్ద పెద్ద పార్టీలు తుడిచిపెట్టుకొని పోగా తెలంగాణాలో మాత్రం క్రొత్తగా ఏర్పడిన పార్టీ 13 సీట్లను గెలుచుకున్నారు 14లో దాని మర్మం ఏమిటని ఒకసారి యెవ్వరయినా ఆలోచించారా? ప్రజలలో అసంతృప్తి యెందువల్ల కలిగిందని ఆలోచించారా? కేవలం విద్యార్థులు ఉపన్యాసములు చెప్పినారు అందువల్ల అసంతృప్తి వచ్చింది అనేటటువంటి వారు వ్యక్తుల ఉపన్యాసము కాదు, ఒకసారి కాదు, రెండుసార్లు కాదు, మూడు సార్లు పార్ల మెంటు ఎలక్షనులో తెలంగాణా ప్రజలు తమ అభిప్రాయం స్పష్టంగా చెప్పినారు. ఎందుకు ఆ విధముగా చేసినారు అని ఆలోచన చేసుకుంటే వాస్తవంగా అసంతృప్తి వుందనే నిర్ణయానికి తప్పకుండా రావలసిన అవసరం వుంటుందని నేను మనవి చేస్తున్నాను. ఎందుకు ఈ అసంతృప్తి వచ్చింది. దానిని ఏ విధముగా తీసివేయవలసింది అని ఎట్లా తీసివేస్తే బాగుంటుందని పెద్దలు దీర్ఘంగా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. దాని వమసరించి ప్రయిం మినిస్టరుగారు ప్రయత్నం చేస్తున్నారు. అది తప్పకుండా హర్షించవలసినదే. దీనిని యింత తొందరగా పరిష్కారం చేస్తే అంతమంచిది. ఎంతత్వరగా వీలయితే అంత తొందరగా పరిష్కారం చేయవలసినదని నేను ఈ మేరకుమంచి వారిని ప్రార్థిస్తున్నాను అంతేకాదు. వ్యక్తికంలో గాని ఉపన్యాసంలో గాని పాలసీలలో గాని వీకర్ సెక్షన్లను మెరుకబడిన జాతులవారికి అశక్తులుగా ఉన్నవారికి ఆర్థిక స్థోమతు పెంచడానికి ప్రయత్నం చేస్తామని ఉపన్యాసాలు చేసినంత మాత్రాన సరిపోదు. వాస్తవంగా ఈ ప్రోగ్రెసివ్ మెజర్సును ఇంప్లిమెంటేషను చేయడం సవ్యంగా జరుగుతున్నదా లేదా, వరియైనవారికి అందుతున్నాయో లేదా అని చూడాలి, ఎంతయినా డబ్బు ఖర్చు కావచ్చు. చెందవలసినవారికి చెందకపోవచ్చు ఆ డబ్బు సద్వినియోగం కావడం లేదనేది యిదివరకు ఎన్నోసార్లు ప్లడ్ రిలీఫ్ సందర్భంలోను ఫ్యామిన్ రిలీఫ్ సందర్భంలోను మధ్య వర్తులు కాచేస్తున్నారు అని చెప్పివస్తుంటే వేగ్ యారేటేషను చేస్తున్నారు అన్నప్పుడు దీనిపైన ఎంక్వయిరీ కమిటీ వేయించండి. ఎంక్వయిరీ కమిటీ వేయించి ఎంక్వయిరీ చేయిస్తే వగ్గుంగా విషయాలు బయటికి వస్తాయి. ఆ విధముగా రాకపోతే క్షమాపణ చెప్పడానికి సిద్ధముగా వున్నాము. ప్రభుత్వం ఎంక్వయిరీ చేయించకపోతే తప్పకుండా దీనిలో గూడుపుఠాణీ వుందని అనుకోడానికి అవకాశం వుంటుంది. హరిజనులకు గిరిజనులకు వెనుకబడిన జాతులకు కేటాయింపులు చేసినాము అని గవర్నరు ఉపన్యాసంలో చెప్పినారు. కేవలం కేటాయింపులు వరిపోవు. మధ్యవర్తులు కాచేస్తున్నారా లేక వరియైనవారికి చెందుతున్నాయా లేదా అని చూడాలి. ఇదివరకు ప్రోగ్రామ్సులో ఉపమానం చెబుతున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

టూపర్స్ సొసైటీలకు యిచ్చే ఫండ్స్ వారికి చెందుతున్నవా? సొసైటీలు పెరుతున్నారు. మధ్యదళారులు కాజేస్తున్నారు. ఫలితాలు వారికి చెందడములేదని ఇక్కడ ఎన్నో సార్లు చెప్పాము. అట్లాగే హరిజనుల ఇండ్ల స్థలాలకోసము డబ్బు కేటాయింపు జరుగుతోంది. కాని దానిని కూడ మధ్య దళారులే కాజేస్తున్నారు. అందువల్ల అమలు జరిపే మెషినరీ సక్రమముగా లేదు. ఈ విషయములో ప్రభుత్వము ఎప్పటికపుడు జాగ్రత్త వహించి తగు చర్యలు తీసుకొనడానికి ప్రయత్నము చేయాలి. అట్లా చేయడానికి ప్రయత్నముచేస్తేనే ఏమైనా అనర్థకాలుపోయే అవకాశము ఏర్పడుతుంది. ఈ ప్రభుత్వము కరప్షన్ పోవడానికి ఏమైనా ప్రయత్నము చేస్తున్నదా అంటే అది కూడ అలవాటు అయిపోయినదనే చెప్పవలసి వుంటుంది. అన్ని వర్గాలలో అలవాటు అయిపోయినట్లు కన్పిస్తున్నది. పూర్తిగా తొలగించడానికి అవకాశము లేకపోవచ్చును. కాని కొంతవరకు తగ్గించడానికి అయినా ప్రయత్నము చేయాలి. కాని ఇని పూర్తిగా ప్రబలిపోయి వుందని అనుకొంటాను. తగ్గించడానికి ప్రయత్నము చేయలేదు. ఎన్నోసార్లు ఇక్కడ చెపుతున్నాము. హైకోర్టునుంచి అనేక తీర్పులు వస్తున్నవి. మంత్రులపైన వచ్చిన పిటిషన్స్‌ని కూడ డిపెండ్ చేసుకొనడము జరుగుతున్నది. హైకోర్టు తీర్పులను క్రిటిసైజ్‌చేసే అధికారము మాకు లేదు అనుకోండి. సుప్రీమ్‌కోర్టుకు వెళ్ళినపుడు ఆ తీర్పులను కొట్టివేస్తే వాటిని అమలు చేయరు. అమలు చేయడానికి ప్రయత్నము చేయడములేదు. వెల్‌ఫేర్ ఫండ్ విషయములో అది వెల్‌ఫేర్ ఫండ్ కాదని ఇక్కడ, కౌన్సిల్‌లోను అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించినవారు చెప్పడము జరిగింది. కాంగ్రెసు బెంచీలనుంచి కూడ చెప్పారు. కౌన్సిల్‌లో కూడ ట్రెజరీ బెంచీలనుంచి చెప్పారు. పీయస్ ఎలిగేషన్స్‌ని పెట్టారు. మిగతా రాష్ట్రాలలో వెల్‌ఫేర్ ఫండ్స్ కాని, రాఫిల్స్‌గాని గవర్నమెంటే నడుపుతున్నట్లు చెప్పడము జరిగింది. కొందరు మంత్రులు దీనిని రక్షణ చేయడానికిచేసిన ప్రయత్నము గత మీటింగులో జరిగిన చర్చలను తీసిచూస్తే తెలుస్తుందని మనవి చేస్తున్నాను. ఎందుకు డిపెండ్ చేయవలసిన అవసరము వచ్చినది? దానివల్ల ప్రజలలో అమమానాలకు దారి తీయలేదా? ఆ రికార్డు బయటకు వచ్చినట్లు చూస్తున్నాము. రూపాయి ఎవరిది? 65 శాతము కమిషన్ టోగస్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి యిచ్చి చేస్తే దీనినుంచి ప్రభుత్వానికి ఏమి వచ్చినది? దీనిని షీల్డు చేయవలసిన అవసరము ప్రభుత్వానికి ఏమి వచ్చినది? రాజకీయాలలో అటు వారు ఇటు రావచ్చును. ఇటువారు అటు పోవచ్చును అనేది చూస్తూనే వున్నాము. తప్పు జరిగినపుడు ఎవరి తప్పు వారు అనుభవించడానికి సిద్ధమే అని ప్రభుత్వము నిర్ణయము తీసుకొనివుంటే ఈనాడు ప్రభుత్వముపైన రిప్లెక్టుకాకుండా వుండేది. దానిని డిపెండ్ చేసుకొని చెప్పవలసిన అవసరము ఏమి వచ్చినది? పోలీసువారు హరిప్రసాద్ గారిపైన పెట్టిన ఛార్జెస్ ఈ హౌస్‌లో అన్ని రాజకీయపార్టీలు పెట్టిన ఛార్జీలే కాని కొత్తవి కావు. అనేక విషయాలు పత్రికలలో వస్తున్నవి. పత్రికలలో వస్తే అది మాప పత్రిక అనో, పక్ష పత్రిక అనో, వార పత్రిక అనో, వారు వ్రాసుకొంటారులే అని అనడము న్యాయము కాదు. ప్రభుత్వమే వారికి పెర్మిషన్ యిస్తున్నది. ఆ పత్రికలు యెల్లో జర్నలిజమ్ అనుకుంటే ఆపుచేయండి. వారి వ్రాసినది పత్రికముఖముగా

వుంది అనుకుంటే ఎంక్వయిరీ చేయించి వెంటనే బాధ్యులైనవారిని శిక్షించండి. వ్రాసుకొనేవారిని వ్రాసుకోనివ్వండి అంటే పత్రికలకు గౌరవము కాదు. ప్రభుత్వానికి గౌరవము కాదు. ఏ పత్రిక అయినా కాని దానిని నోట్ చేసుకొని ఎంత వాస్తవము వుందనేది చూసి తగిన చర్య తీసుకోడానికి ప్రయత్నము చేయాలి. కొంతమంది పెద్దలకు కూడ సంబంధము వుందని కోర్టులో కేసులు పెట్టారుట. దానిని గవర్నమెంటు విచారణ చేయాలని అన్నారట. ఈ గవర్నమెంటు విచారణ చేయడము జరుగుతుందని ఆశించవచ్చునా? మన స్టేటుకు సంబంధించిన విషయము కాబట్టి సెంట్రల్ ప్రభుత్వానికి అప్పగించండి. వారు విచారణ చేస్తారు. తప్పు వుంటే వుందని, లేకపోతే చేదని తెలుస్తారు. ఈ ప్రభుత్వమే విచారణ చేయాలనే విషయము సమంజసము కాదని మనవిచేస్తున్నాము. అన్ ఎంప్లాయిమెంటును దూరము చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. తీసుకోబోతున్నాము అని చెప్పడమే కాని గ్రామీణ ప్రాంతాలలోగాని, పట్టణ ప్రాంతాలలోగాని ఎడ్యుకేటెడ్ అన్ ఎంప్లాయిడ్ ఎంతమంది వున్నారనే స్టాటిస్టిక్స్ లేవు. ఆగ్రికల్చరల్ లేబర్ కండిషన్స్ ఏమిటి? వారికి సంవత్సరములో 60 రోజులకంటె కూలి దొరకదు. మిగతా రోజులలో వారి పరిస్థితి ఏమిటి? అన్ ఎంప్లాయిడ్, అండర్ ఎంప్లాయిడ్‌యొక్క ఆర్థిక పరిస్థితిని పెంచడానికి ఏవిధంగా ప్రయత్నము చేస్తున్నారు. ఇది జైంగాటిక్ ప్రోబ్లమ్ అయిపోయింది అంటున్నారు. జనాభా పెరుగుదల ఏవిధంగా వున్నదీ తెలుసు. ఆ దామాషా ప్రకారము ఈ సమస్యను పోగొట్టడానికి ప్రయత్నము చేస్తే ఒకేసారి ఇంత పెరిగింది అని అనుకోవడానికి అవకాశము వుండేది కాదు. కాని ఇప్పుడు ఏవిధంగా టాకిల్ చేస్తారు? ఉపన్యాసాలతో సంతృప్తిపడే రోజులు పోయినవి. ఈ అసంతృప్తి ఎక్కువ అయితే దేశము ఏ ధోరణిలో పోతుంది, దాని పరిణామాలు ఏమిటి అనేది ఆలోచించుకోవలసి వుంటుంది. ఇంజనీర్సులో, ఆగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్‌లో; టెక్నికల్ పెర్సొనల్‌లో ఎంత తీవ్ర అసంతృప్తి పెరిగి వున్నదో ఆలోచించండి. వారికి వున్న కొద్ది ఆస్తిని అమ్ముకొని చదివించుకొన్నప్పుడు ఉద్యోగాలు దొరకకపోతే వారియొక్క ఆలోచన ఎలా వుంటుందనేది ఆలోచించండి. అన్‌ఎంప్లాయిమెంట్‌ను పోగొట్టడానికి తగిన చర్యలు ప్రభుత్వము తీసుకొనవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాము. ప్రతి కుటుంబములోను ఒకరికి అయినా ఉద్యోగము కల్పించడము మా ఆశయము అని వరసారెడ్డిగారు చెప్పారు. ఆశయాలు అమలు అయితే ప్రయోజనము కాని లేకపోతే ఏమి లాభము వుంటుంది? ఆశయాలలో వారికి మాకు భేదాభిప్రాయము లేదు. వాటి అమలులోనే భేదాభిప్రాయాలు కలుగుతున్నవి. ప్రణాళికలలో అభిప్రాయభేదము లేకపోవచ్చును కాని అమలు విషయములో వారి ఆలోచనకు, మా ఆలోచనలకు పెద్ద అగాతము ఏర్పడుతున్నది. కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ సెక్టారు అండర్‌టేకింగ్స్‌లోగాని, రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ సెక్టారు అండర్‌టేకింగ్సులోగాని బయటి రాష్ట్రాలవారు ఎంతమంది వున్నారనే లెక్కలు తీయించవలసిన అవసరము వుందనేది ఇవాళ పత్రికలలో వచ్చినది. ఆయా పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌లో మేనేజింగ్ డైరెక్టర్స్ ఎక్కడెమంచి వస్తున్నారు? వారు ఏవిధంగా రిక్రూట్ చేస్తున్నారు? క్లాస్ 4కి సంబంధించివారినికూడ యితర రాష్ట్రాలనుండి తీసుకురావలసిన అవసరము

ఏమి వచ్చినది? ఈ ప్రాంతమువారు ఎంతమంది ఉన్నారు? ఆ ప్రాంతమువారు ఎంత మంది ఉన్నారు లెక్కలు తీస్తే వాస్తవ పరిస్థితులు ఆలోచించడానికి అవకాశము వుంటుంది. అనలే ఉద్యోగాలు లేవు అనుకుంటూవుంటే వున్న వుద్యోగాలను కూడ బయటివారు తీసుకొని పోతున్నారనే విషయములో అసంతృప్తి ఎక్కువగా వస్తున్నది.

ఇక ప్రభుత్వ యంత్రాంగము నడిచే విధానము ఆలోచించినపుడు ఒక విషయములో అసంతృప్తి ఎక్కువగా వస్తున్నది.

ఇక ప్రభుత్వ యంత్రాంగము నడిచే విధానము ఆలోచించినపుడు ఒక విషయములో బాధ కలుగుతోంది. సత్సంప్రదాయాలను సృష్టించవలసిన అవసరము ఎంతైనా వుంది. చిన్నచిన్న సంప్రదాయాలను కూడ ఉల్లంఘించడానికి ప్రయత్నము చేసి నిర్లక్ష్యముగా చూడడము జరుగుతున్నది. శాసన సభ్యులు మంత్రులకుగాని, ఆఫీసర్లకుగాని ఏదైనా ఏదైనా ఉత్తరాలు వ్రాస్తే వాటిని ఎక్నాలెడ్జ్ చేసే కనీస బాధ్యత వారిపైన వుంటుంది. అదికూడ కరవైపోయింది. ఎక్నాలెడ్జ్ చేస్తే యాక్షను సంగతి తరువాత వస్తుంది. కనీసము ఎక్నాలెడ్జికూడ లేకుండాపోతే ఈ శాసనసభ ఎందుకు, దీనికి ఏవిధంగా గౌరవము యిచ్చినట్లు అవుతుంది? వ్యక్తి స్వేచ్ఛ వుండాలని అంటాము. ఉపన్యాసాలు చేస్తాము. ఉత్తరము వ్రాస్తే జవాబు యివ్వరు. సీనియర్ ఉద్యోగులు ఎక్నాలెడ్జి చేయరు. ఏ అసిస్టెంటు సెక్రటరీలో, సెక్షను ఆఫీసరులా సంతకము పెట్టి రిప్లయిప్ యిస్తున్నారు. నేరుగా సీనియర్ ఆఫీసరు సంతకము పెట్టాలికాని సెక్షను ఆఫీసరుగాని, అసిస్టెంటు సెక్రటరీగాని ఎక్నాలెడ్జి చేయడము మంచి సంప్రదాయము కాదని మనవి చేస్తున్నాము. దీనికి నిదర్శనాలు చెప్పమంటే చాలా చెప్పగలము. ఇవి పేగ్ అల్లిగేషన్స్ కాదు. ప్రత్యేకంగా పేర్లు దీనికి సంబంధించి చెప్పవలసిన అవసరం లేదు. ఎందుకంటె దెక్డిపై చేయాలనే మా ఉద్దేశము. కాని దురదృష్టవశాత్తు ఉత్తరాలకు ఆక్నాలెడ్జ్‌మెంట్సు రావడంలేదు. ఎప్పుడైనా ఒకటి వస్తే, అది యు.డి.సి. చేతనో లేక ఎల్.డి.సి. చేతనో ఆక్నాలెడ్జ్ చేయడం జరుగుతుంది. దానికి రూల్సు మార్చి వాళ్ళతో ఆ విధంగా చేయించాలంటే, నాకేమి ఆక్షేపణ లేదు. I am not casting an aspersion on any UDC or LDC or any category of staff, but the Secretary is expected to acknowledge according to Standing Orders, That is why, I am bringing to the notice of the Government that this may be stopped forth-with and action taken suitably against the defaulting officers. ఇక లేండ్ అసైన్‌మెంటు విషయంలో ఇన్ని ఎకరాలు వంచామని అన్నారు. వాస్తవంగా గ్లెరింగ్‌కేసన్ చూపించగలము; ఎవరికి నిజంగా భూమి చెందుతున్నదనే విషయం గురించి ఏవరికో హరిజనులకు 2 ఎకరాలలో, 4 ఎకరాలో ఇస్తారు. కాని దానికి కావలసిన లోన్సు కూడ ఇవ్వాలి. లేకపోతే పట్టా భూమి తీసుకొని ఏమి చేసుకొంటారు. వ్యవసాయము చేసుకోవాలంటే పశువులు కావలసి యుంటుంది, నాగలి కావలసి యుంటుంది. మరి వీటి కన్నిటికి డబ్బు కావలసి యుంటుంది. కమక 200 రూపాయలో అంతో ఇంతో ఇచ్చి

నట్లయితే వ్యవసాయము చేయడానికి అవకాశము ఉంటుంది. లేకుంటే ఆ భూమి కాస్తా అమ్ముకొంటాడు. కనుక హరిజనులకు కేవలము భూమి ఇవ్వడమే కాకుండా, దానికి కావలసిన ఇతర సదుపాయాలు కూడ కల్పించవలసిన అవసరం వున్నది. రిప్రిక్షన్సు పెడుతున్నారు, ఈ భూమి అమ్ముకోడానికి వీలులేదని. కాని అమ్ముకొంటూనే ఉన్నారు. తాకట్టు పెట్టుతూనే వున్నారు. అన్యాక్రాంతము జరుగుతూనే వున్నది; చేతులు మారుతూనే వున్నాయి. వాటిని గురించి లెక్కలు చూపించండి తెలుస్తుంది. వారి చేతిలో వున్నదా లేదా అనేది. కనుక హరిజనులకు గాని, గిరిజనులకు గాని దానికి కావలసిన పేపర్ వితాల్ కూడ కల్పించడానికి ప్రయత్నము చేయాలి. రైతులకు కావలసిన సౌకర్యాలు కలిగించాలి, పంటలు బాగా పండించడానికి ప్రయత్నం చేయాలి అంటున్నారు. దిండ్లో ఎవరికి బేదాభిప్రాయములేదు. ఆటువంటప్పుడు ఎలెక్ట్రిక్ చార్జస్ పెంచామని అన్నారు; 12 పైసలు నుంచి 15 పైసలకు. పేదరైతులు ఒక చిన్న బావి త్రవ్వుకోవాలన్నా, ల్యాండ్‌మార్టగేజ్ బ్యాంకులోనో అక్కడో ఎక్కడో అప్పు తెచ్చుకొని కరెంటు తెచ్చుకొని ఎన్నో తంటాలు పడి, ఒక బావి పెట్టుకొనిన తరువాత 12 పైసల నుంచి 15 పైసలకు పెంచడం అంటే వారికి చాలా కష్టమవుతుంది. ఇదివరకు మెమొరాండాలు ఇచ్చాము. మినిమం గ్యారంటీన్ అయినా కనీసం తీసివేయండి అని, అంటే ఆలోచిస్తున్నాము, బాగానేవున్నదని ఎలెక్ట్రిసిటీ బోర్డు ఛెయిర్మెన్ వ్రాశాడు మినిమం గ్యారెంటీ అయినా కనీసం తీసివేయండి అంటే ఆది అట్లాగే వుంది. పైగా రేటుకూడ పెంచ చేస్తున్నారు. వ్యవసాయదారులకు భారం పడుస్తామని చెప్పుతున్నారు గాని, ఈ విధంగా అన్నిటి రేట్లు పెరుగుతున్నాయి. యెరువుల రేట్లు పెరుగుతున్నాయి. లేబర్ చార్జీలు పెరుగుతున్నా పెట్టిపైడు పెరుగతున్నాయి. ఈ విధంగా అయితే వ్యవసాయము చేసేవానికి గిట్టుబాటు ఎట్లా అవుతుంది. వీటికితోడు ఇంకొక అవాంతరము ఏర్పడింది. కరువులో అధికమానము అన్నట్లు, యెక్కడ చూచి నప్పటికి వర్షాలు లేవు. ఒక చుక్క నీరులేదు. డెల్టా ప్రాంతాలలో తప్ప ఆంధ్ర ప్రాంతములో ఎక్కడా వర్షము పడలేదు. డ్రై క్రాప్సు అన్ని యెండిపోతున్నాయ; సీడ్లింగ్సు యెండిపోతున్నాయి. దీనికి రిలీఫ్ వర్క్సు ఏవిధంగా పెట్టాలి అనేది ఆలోచించాలి. ఇంక నాలుగు రోజులు అయితే ఫుడ్ స్కేర్సిటీ వస్తుంది, దానిని తట్టుకోడానికి ప్రయత్నాలు చేయాలి. ఇదివరకు వున్న ఆహార ధాన్యాలు అన్ని బయటికి పోయినాయి. మే వరకే 8 లక్షల టన్నుల బయటికి పోయినాయి. ఫుడ్ కార్పొరేషన్ ద్వారానే కాకుండా, స్టేట్ గవర్నమెంటు డిస్ట్రిబ్యూషన్ సైస్ అన్ని బయటికి పోయినాయి. అందువలన ఫుడ్ స్కేర్సిటి ఏర్పడుతుంది. ఈ పరిస్థితి తీవ్రమవుతుందనే ఆక్షమాపము నాకు వున్నది. ఇంకా ఏదో This yawning gap between the haves and the havenots దీనిని తగ్గించడానికి ప్రయత్నం చేస్తాము. సిలింగ్ ఆన్ అప్పన్ ప్రాపర్టి పెడతామని అ విధంగా చెప్పడం జరిగింది. ఈ లెజిస్లేషన్ బాగా వుంటుంది గాని ఎగ్జంప్షన్స్ చాలా వుంటాయి. దానివలన అసలు యాక్టుచివరకు సున్న అవుతుంది. కనుకదాంట్లో ఎగ్జంప్షన్సు లేకుండా దానిని గురించి ఆలోచించవలసిన అవసరం వున్నది. అన్నిటికంటే ముఖ్యంగా ఎస్.జి.ఓస్. విషయము వున్నది. ఈ విషయము గురించి అప్పుడే మేము పత్రికలలో

ప్రకటనలు కూడ ఇచ్చాము. శాసనసభను పిలిపించి ఈ విషయంగురించి చర్చిస్తే బాగుంటుందని, ప్రభుత్వానికి యెన్నో సార్లు విజ్ఞప్తికూడ చేశాము. ఎన్. జి. ఓస్. స్ట్రయిక్ జరుగుతున్నప్పుడు తప్పకుండా ప్రతిపక్ష పార్టీలను పిలిపించి, శాసనసభను సమావేశపరచి, ప్రభుత్వాలను కాన్ఫిడెన్సులోకి తీసుకొని ఈ విషయం గురించి చర్చించి వుండినట్లయితే, వాస్తవంగా ప్రభుత్వముయొక్క పరిస్థితి ఈవిధంగ వున్నదని మేము కన్విన్సు అయినట్లయితే, వారికి ఆవిధంగా మేము చెప్పేదానికి అవకాశము వుండేది. రాష్ట్రము మొత్తము మీద ఇంత గట్టిగా, ఇంత యునైట్‌గా, 56 రోజులు స్ట్రయిక్ చేసినప్పుడు – ఇటువంటి స్ట్రయిక్ యిదివరకెప్పుడు మనము రాష్ట్రములో కనినిని యుండలేదు—ఆటువంటి గొప్ప స్ట్రయిక్ ఎన్.జి.ఓస్. చేసినప్పుడు మీరు దీనిని సాల్వ్ చేశారు. ఆనడం అనేది సరియైనది కాదు దానిని సాల్వ్ చేయడం కాదు. దానిని సప్రెస్ చేసినారు. వారి కడుపు మీద దెబ్బ కొట్టినారు. వారికి విధిలేకుండా సరండర్ అయినారు. ఇటువంటి పరిస్థితిలో వారు ఏ మనసుతో పనిచేయగలుగుతారు? ఏమి పని జరుగుతుంది? ఆలోచించండి. ఈ విధంగా వారు మానసికంగా బాధపడు తున్నప్పుడు. కష్టాలకు గురి అవుతున్నప్పుడు, పని ఏ విధంగా చేయగలుగుతారు. కార్యక్రమము పూర్తిగా స్థంభించి పోవడానికి అవకాశము ఉంటుంది లేదా ఆలోచించండి. ఏ విషయమైనా సంప్రతింపుల తోటి పరిష్కారము కావాలి గాని సప్రెషన్‌తోటి, ట్యాక్టిక్సుతోటి పరిష్కారము చేయలేరు. సరండర్ అయితే సమస్యలు పరిష్కారము కావు మనము ప్రజాస్వామ్యములో వున్న వాళ్ళము గనుక సమస్యలు. ఇన్యూస్ ఏవో వస్తూనే వుంటాయి. వాటిని సంప్రతింపులతోటి పరిష్కారము చేసుకోవడం న్యాయము. ఎలెక్షన్‌కు ముందు ఏకో వాగ్దానాలు చేశారు వెస్టు గోదావరిలో. దానిని అనుసరించి వీళ్ళు స్ట్రయిక్ నోటీసు ఇచ్చారు; పరిష్కారము అవుతుంది, గెలుస్తాము అనే భ్రమలో వున్నారు, స్ట్రయిక్ నోటీసు ఇచ్చారు. చివరకు ఈ కర్మకాండ అంతా జరిగింది. ఫైరింగులో ఇద్దరు చనిపోవడం జరిగింది; ఎన్ని కుటుంబాలు, ఎంతమంది పిల్లవాళ్ళు ఎంత బాధ పడినారు అనే విషయము ఆలోచించినట్లయితే, భారత దేశములో ఎక్కడగాని ఎవరు స్ట్రయిక్ చేసినప్పటికి-మనము ఎన్నో స్ట్రయిక్స్ చూస్తున్నాము-స్ట్రయిక్ పీరియడ్‌లో డబ్బు యివ్వకపోవడం అనేది, వాకు తెలిసినంతవరకు, ఎక్కడా జరగలేదు. అటువంటప్పుడు ఇక్కడ మాత్రము ఈవిధంగా వారికి ఆ పీరియడ్‌లో జీతము ఇవ్వకపోవడం ఏమాత్రం న్యాయము కాదు. సాంప్రదాయము కాదు. వాళ్ళకు ఏవో బెనిఫిట్సు ఇస్తున్నాము అంటున్నారు. అది ఈ చేతిలో ఇచ్చి ఆ చేతిలో తీసుకోవడమే అవుతుంది గాని మరేమి కాదు. కనుక ఈ అవసరమైతే, ఈ ఉద్యోగులు, క్లాస్‌ఫార్ ఎంప్లాయీస్ గాని, ఎన్. జి. ఓస్ గాని ఎంతవరకు నివేదించగలుగుతారు? వారందరుకూడ అన్నిరకాలుగా బాధపడ్డారు. ఈ విధమైన స్టిఫ్ యాటిట్యూడ్‌తో, రెవెంజ్‌ఫుల్ యాటిట్యూడ్‌తో ఈ సమస్యను పరిష్కారము చేయడం అనేది ఏమాత్రము సమంజసము కాదు. ప్రజాస్వామ్యమయొక్క గౌరవాన్ని, సిద్ధాంతాను కాపాడవలసిన అవసరం ఎంతైనా వున్నదని నేను ప్రత్యేకంగా ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. దీంట్లో 12 కోట్లు మిగిలింది అంటున్నారు 12 కోట్లు ఓవర్‌డ్రాఫ్ట్‌లో తక్కువ

అయితే కావచ్చును. వారి పొట్ట కొట్టి ఓవర్‌డ్రాఫ్ట్ 12 కోట్లు తగ్గింది అని చెప్పి సంతోషపడితే న్యాయం కాదు. దుబారా ఖర్చు తగ్గించకుంటే ఓవర్‌డ్రాఫ్ట్ తగ్గుతుంది కాని ఉద్యోగుల జీతాలు రెండు నెలలు ఇవ్వకపోతే ఓవర్‌డ్రాఫ్ట్ తగ్గుతుంది అనుకుంటే న్యాయం కాదు. ఉస్మానియా యూనివర్సిటీవారు తమకు గ్రాంట్ ఒక కోటి 50 లక్షలు రు ఇవ్వాలని, లేకపోతే అది మూతపడుతుందని చెప్పినపుడు ఏడ్చినవాని కళ్ళు తుడిచినట్లు వారికి లోగడ కొంత డబ్బు ఇచ్చారు. మళ్ళీ ఇపుడు అటువంటి పరిస్థితి ఆక్కడ రాబోతున్నది గవర్నమెంటు ఇదివరకు చేసిన వాగ్దానం ప్రకారంగా ఉస్మానియా యూనివర్సిటీకి అ గ్రాంటు యిస్తే అ ఇన్‌స్టిట్యూషన్ నిలబడటానికి అవకాశం ఉంటుంది లేకపోతే ఉండదు. ఈమధ్య ఎక్‌సైజ్‌కు సంబంధించిన హైకోర్టు డెసిషన్ వచ్చింది. ఎక్‌సైజ్ డ్యూటీ కలెక్టు చేయటానికి ఎవరికైనా లైసెన్సు కావాలి. గవర్నమెంట్ డిస్టిలరీకి లైసెన్సు తీసుకోలేదు. వారు టెక్నికల్‌గా హైకోర్టులో పెడితే, వారు కొట్టేశారు. గవర్నమెంటు ఫ్యాక్టరీ అయినప్పటికీ లైసెన్సు తీసుకోవాలి కనుక, మీరు ఎక్‌సైజ్ డ్యూటీ కలెక్టు చేయటానికి వీలులేదు అన్నారు. ఇపుడు ఎక్‌సైట్ డ్యూటీ కలెక్టు చేయటంలేదు. కాని లెక్కలు మాత్రం అడుగుతున్నారు. కొంతిమంది కలెక్టు చేసుకుంటున్నారు. ఆ డబ్బు ఏమవుతున్నదో, ఎక్కడకు పోతున్నదో తెలియదు. దానిని గురించి ఆలోచన చేయాలి. తెలంగాణా విలేజ్ ఆఫీసర్స్ సంవత్సరాలనుంచి బాధపడి హైకోర్టు నుంచి జడ్జిమెంట్ తెచ్చుకున్నారు. విలేజ్ ఆఫీసర్స్—అన్నది అది పదవి కాదని, అది ప్రాపర్టీ అనీ జడ్జిమెంట్ వచ్చింది. పది నెలలు అయినా, దానిని ఇంప్లిమెంట్ చేయకుండా ఉంచారు. నేను రెవిన్యూ సెక్రటరీగారికి వ్రాసివున్నాను. "మీరు అమలుచేయడలచుకుంటే —హైకోర్టు జడ్జిమెంటును అమలుచేయండి; లేకపోతే మీరు సుప్రీం కోర్టుకు వెళ్ళి దానికి పై తెచ్చుకోండి. లేకపోతే ఇక్కడ ఉన్న యాక్టును మార్చండి" అని వ్రాశాను. ఈ మూడు చేయకుండా, ఎజ్జామినేషన్ అని చెప్పి 11 నెలలనుంచి ఆపేసి పెట్టటం ఎంతవరకు సమంజసమో ఆలోచించండి. బాక్‌వర్డ్ క్లాసెస్ జి. ఓ. స్థిరీకరణ అయినదానిపైన లచ్చన్నగారు చెప్పారు. దానిని తొందరగా పరిచేయటానికి ప్రయత్నం చేయాలి. కాలాయాపన జరిగితే దాని ప్రతిఫలం రాదని మనవి చేస్తున్నాను. తెలంగాణాకు సంబంధించి సర్వీసెస్ సమస్య ఉంది. సర్వీసెస్‌లో ఎంత తీవ్ర అసంతృప్తి ఉన్నదో మీరు చూస్తున్నారు. ఇంప్లిమెంట్ సక్రమంగా జరగటంలేదు ఇంతమంది సర్వీసెస్ ఉన్నప్పుడు —ఇన్ని అప్లికేషన్స్ వచ్చాయని, ఇన్ని డిస్పోజ్ ఆఫ్ చేశామని, ఇన్ని జరిగినవని గవర్నర్ ప్రసంగంలో వ్రాశారు. నేను యీ సందర్భంలో ఎడిషనల్ చీఫ్ సెక్రటరీగారికి వ్రాశాను. ఇవే ఫిగర్స్ మీరు రిప్రొడ్యూస్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్రాస్తే ఆవే ఫిగర్స్ వస్తాయి. ఎవరికీ యీ రిలీఫ్ కలుగజేసినారు. వారు పేర్లు ఇవ్వండి అని అంటే పేర్లు మాత్రం ఇవ్వము అంటారు. ఆర్డర్స్ ఇస్యూ చేయబడినవి అంటారు- ఆర్డర్ ఇంప్లిమెంట్ అయ్యాయా అంటే ఆ ప్రశ్న కి వుండదు. ఆర్డర్స్ ఇస్యూ చేశామని

చెప్పి సంతృప్తిపడుతున్నారు. ఆ ఆర్డర్స్ ఇంప్లిమెంటేషన్ మాత్రం సక్రమంగా జరగటం లేదు. ఎవరు పిటీషన్ పెట్టుకొన్నారో వారి పేర్లు చెబితే ఇంప్లిమెంటేషన్ జరిగిందా, లేదా, అన్నది తెలుసుకోటానికి ఎవరైనా రిప్రజెంట్ చేసుకొనేవారికి అవకాశం వుంటుంది. అది మీ పర్‌ప్యూలో లేదు; ఆది మీరు చూడటానికి అవకాశం లేదు; అని రీజినల్ కమిటీకి చెప్పటం జరిగింది. మీరు నిజంగా పరిష్కారంచేస్తే-ఇదిగో, యీ విధంగా వీరికి చేశాము అని చెప్పి, వారి పేర్లు బయటపెడితే నష్టం ఏమి వున్నది? ఆది టాప్ సీక్రెట్ అంటున్నారు. ఆ టాప్‌సీక్రెట్ ఏమిటో నాకు అర్థంకావటం లేదు. లాభం చేసినవారికి - వారి పేరు చెబితే వారు సంతోషపడతారు. మేము కూడ సంతోషపడతాము. కాని, ఆ పేర్లు మేము ఇవ్వము అంటారు. ఫిగర్స్ మాత్రం ఏవో ఇస్తూ వుంటారు. కేంద్రప్రభుత్వానికి వ్రాస్తే అవే ఫిగర్స్, చీఫ్ సెక్రటరీకి వ్రాస్తే అవే ఫిగర్స్ వుంటాయి. ఇక్కడ ఆడిగితే ఎవరికీ రాలేదు అంటారు. స్టేటు అడ్వయిజరీకమిటీ అన్నారు. సెంట్రల్ అడ్వయిజరీ కమిటీ అన్నారు. రెండు డిపార్టుమెంట్స్‌లో సెంట్రల్ అడ్వయిజరీకమిటీ తీర్పులు బుట్ట దాఖలు చేశారు. మనం దేనినైనా ఒకదానిని సుప్రీమ్ అథారిటీ అని అనుకోవాలి. మనకు హైకోర్టు ఒక సుప్రీమ్ అథారిటి. దానికంటె సుప్రీమ్‌కోర్టు సుప్రీమ్ అథారిటీ. లేకపోతే స్టేట్స్‌రి అర్గనైజేషన్ ప్రకారంగా సెంట్రల్ అడ్వయిజరీకమిటీ అని పెట్టుకొన్నాము. సెంట్రల్ అడ్వయిజరీకమిటీ రికమెండేషన్స్-ఇంటిగ్రేషన్, ఈక్విషన్, సీనియారిటీ విషయాలు వచ్చినపుడు వాటిని అమలు జరపటానికి ప్రయత్నం చేస్తున్నారా? ఇరిగేషన్ డిపార్టుమెంట్ యీ విధంగా ఇంటిగ్రేషన్ లిస్టు తయారుచేసి తొందరగా కేంద్రప్రభుత్వానికి పంపిస్తామంటే ఒక మంత్రి ఒక ఫైల్ కదలనివ్వటంలేదు. వారికి వ్యతిరేకంగా పోతుందేమోననే అనుమానం కలిగితే ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో ఆ ఫైల్ కదలటంలేదు. అది వెంటనే పంపించి, అక్కడనుంచి వచ్చిన తీర్పు ఇంప్లిమెంట్ చేయటానికి ప్రయత్నం చేయాలి. అట్లాకాకుండా ఇట్లా సప్రెస్ చేయటానికి ప్రయత్నంచేస్తే యీ సమస్య ఎట్లా పరిష్కారం అవుతుందో ఆలోచించాలి. ముల్కీ రూల్సు విషయం ఇందులో మెన్షన్ చేశారు. ముల్కీ రూల్సుకు, రీజినలైజేషన్ సర్వీసెస్‌కు ఏమి సంబంధమో నాకు అర్థం కావటంలేదు. ఒక సామెత వుంది. శంకరాచార్యకు పీర్లపండగకు ఏమి సంబంధం వున్నది? ముల్కీ రూల్సు వేరు, రీజినలైజేషన్ ఆఫ్ సర్వీసెస్ వేరు, ఈ రెండు క్లబ్ చేయటానికి వీలులేదు. ముఖ్యమంత్రిగారు ఇక్కడ సమాధానం చెబుతూ 70 పేజీలబుక్‌లో అస్యూరెన్స్ ఇచ్చారు. కాని ఇప్పటివరకు అమలు జరగ లేదు. కేంద్రప్రభుత్వానికి పంపించాము అన్నారు ఈరెండు లింకప్ చేసినారు. ఈ రెండు లింకప్ చేయటానికి వీలులేదు. పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్టుపైన సుప్రీంకోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది కాబట్టి మేము కదపటానికే వీలులేదని యీ ప్రభుత్వం చెప్పి అందుకు గట్టిగా చర్యలుతీసుకొంది. హైకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. The old Mulki rules are revived. When they are revived, where is the question of examination now. కాని దానిని అమలు జరపటం లేదు. వారికి ఇష్టమైన జడ్జిమెంట్ వచ్చినపుడు అమలు జరుపుతున్నారు. ఇష్టం లేనప్పుడు అమలు

జరపటం లేదు. హైకోర్టు జడ్జిమెంట్ వచ్చినపుడు—మీకు బాగా లేకపోతే సుప్రీమ్ కోర్టుకు పోయి కొట్టివేయించండి అని చెబితే—ముఖ్యమంత్రిగారు ముల్కీ రూల్సు అమలుచేస్తామని, సుప్రీమ్‌కోర్టుకు అపీల్‌కు వెళ్లము అని ఇక్కడ వాగ్దానం చేశారు. అది బాగానే ఉంది. అయితె అది అమలుచేయటానికి ప్రయత్నం చేయాలి. కాని వానిని కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. సప్లిమెంట్‌ను—ముల్కీ రూల్సును క్లబ్ చేసి ఆఫిధంగా కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపిస్తే కేంద్రప్రభుత్వం ఎంతకాలం ఎగ్జామిన్ చేస్తారో, ఎట్లా చేస్తారో ఆలోచించవలసి ఉంది. Justice delayed is justice denied. సమయానికి రాకపోతే దానివల్ల అసంతృప్తి వస్తుంది. ఇతర రాష్ట్రాంతో పోల్చినపుడు మనం రాష్ట్రంకు వున్న రీజినల్ ఇంబాలెన్స్ తగ్గించటానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అయితే మన రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతంలో వున్న ఇంబాలెన్స్ లేకుండా చేయటానికి తెలంగాణా ప్రాంతంలో వున్న అసంతృప్తి తొలగించటానికి ప్రయత్నం చేయాలి. విశాఖపట్నంలో ఏదో పెట్టామని, రామగుండంలో ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ తీసుకువచ్చామని—యీ రెండు పేర్లు చెప్పి మొత్తం నిరుద్యోగ సమస్య పరిష్కారం అయిందని, ఇండస్ట్రియలైజేషన్ అయిపోయిందని అనుకొని సంతృప్తిపడటం వల్లనది కాదు. This is a very gigantic problem and it has to be tackled at a very high level and with all the forces at our command. హైపౌండ్ వర్డ్స్, హై ఫ్రేజెస్‌తో "We are going to reduce the gulf between the haves and have-nots" అని చెప్పి యావిధంగా ఉపన్యాసాలు చెబితే—ఆ ఉపన్యాసాలుమాత్రం బాగానే ఉంటాయి. ఆ సిద్ధాంతం బాగానే వుంటుంది. కాని అమలుమాత్రం జరగటం లేదు. దానివల్ల తీవ్రమైన అసంతృప్తి రావటానికి అవకాశం వుంది. ఇవ్వదు వోట్ ఆన్ ఆకౌంట్ తీసుకొన్నపుడు—దాని ఫిగర్స్ రెండు ప్రాంతాలకు వేరువేరుగా ఇవ్వాలని, అట్లా ఇచ్చినపుడే బాగా వుంటుందని అనుకున్నప్పటికీ, ఆ ఫిగర్స్ వేరువేరుగా ఇవ్వలేదు. ఇచ్చిన ఫిగర్సులో కూడ—పబ్లిక్ ఎకౌంట్స్ ట్రాన్స్‌యాక్షన్ కానివ్వండి, ఇంటరెస్ట్ ఏ ప్రాంతానికి డెబిట్ చేస్తున్నారు అన్న విషయం కానిండి—తెలంగాణాకు డ్యూ షేర్ 40 పర్సెంట్ ఇవ్వాలని తెలంగాణా రీజినల్ కమిటీ పంపించింది. దీంట్లో పావులేపన్ పేపర్‌పైన 38 పర్సెంట్ చేశారు. మిగతా ప్రాంతంలో బాక్‌వర్డ్ ఏరియాకు 50 పర్సెంట్ ఎలాట్ చేసినారని చెప్పినారు. అది సమంజసం కాదని రీజినల్ కమిటీ యూనానిమస్‌గా పంపించటం జరిగింది. రీజినల్ కమిటీ అంటే—కేవలం రాజేశ్వరరావుగారో వేనో పాప్ చేసి పంపించటంకాదు. ట్రెజరీబెంచీల సభ్యులు, మంత్రులు అందరూకూడా యూనానిమస్‌గా పంపించిన తీర్మానాలు వున్నాయి. మంత్రులకు ఆ తీర్మానములయెడల అభిప్రాయభేదం వుంటే—అక్కడే వ్యతిరేకించాలి. కాని అక్కడ అంగీకరించి తీర్మానాలు పంపించినపుడు ప్రభుత్వం వాటిని గట్టిగా అమలు జరపాలి. కాని దురదృష్టవశాత్తు రీజినల్ కమిటీలో యునానిమస్‌గా రిజల్యూషన్స్ పాసవుతున్నాయి. కాని ఆ మంత్రులు గవర్నమెంట్‌లో దానికి వ్యతిరేకంగా డిసిషన్స్ తీసుకోవటం సమంజసం కాదని మనవి చేస్తున్నాము. అది మీకు ఇష్టం లేకపోతే రీజినల్ కమిటీలోనే వ్యతిరేకించి కొక్కిపారేయండి.

లేదు అంటే అక్కడనే దానిని యెదిరించి మెజారిటి వున్నచి కనుక అక్కడనే కొట్టి పారేయండి. అక్కడ కొట్టి పారేస్తే దాని పీడ విరగడై పోతుంది. అటో యిటో అయిపోతుంది. కాని అక్కడ పాస్‌చేస్తారు. రిపోర్టు అడాప్ట్‌చేస్తారు. ఇక్కడకు వచ్చేటప్పటికి ప్రభుత్వంలో అదే ప్రతినిధులు, మంత్రులు ఇక్కడకు వచ్చి ఎదిరించి దానిని టార్పిడో చేయడానికి డెసిషన్ జరిగితే (యింటరప్షన్) ప్రజలకోసం. ప్రభుత్వంకోసం అంటున్నారు. నాకు అర్థం కావడంలేదు. కార్పొరేట్ బాడీస్ వున్నాయి. కార్పొరేట్ బాడీస్, గవర్న్‌మెంట్ క్రెడింగ్ వీటినన్నిటిని విభజనచేసి, బడ్జెట్ వస్తుంది. ఆ ఫిగర్స్, లోన్స్ తీసుకు వస్తున్నారు. ఆలోన్స్ పైన యింటరెస్ట్ చార్జిచేస్తున్నారు. కామన్ యిస్పిట్యుషన్స్ చేస్తున్నారు. డెట్‌గాని, క్రెడిట్‌గాని, ఎక్స్‌పెండించర్ గాని ఎట్లా బుక్‌చేస్తున్నారు వీటి వన్నిటిని వేరే యిచ్చినట్లయితే అనుమానాలు లేకుండా పోవడానికి అవకాశం వుంటుంది- ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఎగ్జామినేషన్స్ ఎబాలిష్ చేశామన్నారు. డిసెన్షన్స్ లేవు అన్నారు. ఉన్నాయి అన్నారు గవర్న్‌మెంట్ డిసిషన్ అయిందన్నారు. గవర్న్‌మెంట్ డెసిషన్ కాలేదు అన్నారు. రీజినల్ కమిటికి పోయిందన్నారు. ఇది ఏమిటో ఎక్కడ వున్నవో నాకు అర్థం కావడంలేదు. సంవత్సరానికి, మూడు సంవత్సరాలకు ఎక్స్‌కేషన్ పాట్రన్ పూర్తిగా తారుమారు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇదివరకు ఎస్. ఎస్. ఎల్. సి. అన్నారు. ఎస్.ఎస్.సి. అన్నారు. మల్టిపర్పస్ అన్నారు. ఇంటర్ మిడియేట్ బోర్డు అన్నారు. అవన్నీ పోయినాయి. క్రొత్త విధానం 6 రోజులకు ఒక విధానం వస్తున్నది. ఎగ్జామినేషన్స్ విషయం గవర్న్‌మెంట్ డెసిషన్ తీసుకొన్న వంగతి నాకు మాత్రం తెలియదు. గవర్న్‌మెంటు డెసిషన్ తీసుకోకముందు, రీజినల్ కమిటి సబ్జక్టు కనుక రీజినల్ కమిటి డిస్‌కస్ చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటే బాగావుండేది. కాని పోస్ట్‌మార్టమ్ చేయడానికి డెసిషన్ తీసుకుంటారు. ఆర్డర్స్ యిస్సు అయినాయి అంటారు. అక్కడికి వచ్చి డెసిషన్ చేయలేదు అంటారు. ఇవన్నీ చూస్తూవుంటే చేసిన యాక్షన్‌ను సమర్థించు కోవడానికి ఆ విధంగా జరుగుతున్న దనిపిస్తున్నది. మొదలు దీనిని రీజినల్ కమిటికి పంపించినట్లయితే ఎక్స్‌పర్టు ఏమి అన్నారు. ఎగ్జామినేషన్స్ అబాలిష్ చేయమన్నారా, డిసెన్షన్స్ వుండాలి అన్నారా వద్దు అన్నారా, మన్‌తిలీ ఎగ్జామినేషన్స్ ఏమి అన్నారు. అసెన్‌డెన్స్ ఏమి అన్నారు? దీనికి నమిష్టిగా అందరము కలిసి ఒక డెసిషన్ తీసుకుంటే బాగా వుండేది కాని మొదలు అడ్‌హాక్‌గా ఒక డెసిషన్ తీసుకొని తరువాత రీజినల్ కమిటిలోకి వచ్చి డెసిషన్ తీసుకోలేదు అన్నారు. దీనికి ఏదో ఒక వే అవుట్ మనం చేసుకోవలసిన అవసరం యున్నది. వీటివన్నిటిని డిమాండ్స్ వచ్చినప్పుడు హెచ్చుగా చెప్పడానికి అవకాశం వుంటుంది. ధరల విషయం చూచినప్పుడు ధరలు యే విధంగా విపరీతంగా పెరిగిపోతున్నాయో మనం చూస్తూనేవున్నాము. దాని దామాషా ప్రకారం ఉద్యోగులకుగాని, మిగతావారికిగాని మనం సహకారం సౌకర్యం కలుగజేస్తున్నామా లేదా అని ఆలోచన చేయవలసిన అవసరం యున్నది. రోజు రోజుకు పెరిగిపోతూనే వున్నాయి. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయలేదు. ధరలను అరికట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయకపోతే సమాజంలో అది రిప్లెక్టు అవుతుంది.

కరప్షన్‌కు చేయి జాపడానికి అవకాశం కలుగుతుంది. ధరలు ఏవిధంగా అదుపులో పెట్టాలి అనేది చూడక పోయినందువల్ల జీతాలు హెచ్చుగా కావాలని అందోళన చేస్తున్నారు. అది న్యాయం కాదనడం యెంతమాత్రం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. ధరలను అదుపులో పెట్టి రూ. 1-10 పైసలకు దొరికే బియ్యం 80 పైసలకు దొరికినట్లయితే, ఆ విధంగా పైసిస్ యిన్‌డెక్స్ వున్నట్లయితే మనం ఒక నిర్ణయానికి రావడానికి అవకాశం వుంటుంది. లాండ్స్ యిచ్చి గిరిజనులు మొదలైన వారందరికి సౌకర్యం కలుగజేస్తున్నామని చెప్పినారు. ఆంధ్ర ప్రాంతంలో లంబాడీలను వైబ్స్‌లో చేర్చినారు. వారికి అవకాశాలు కల్పించినారు. కేవలం సాంఘికంగా ఆర్థికంగానే కాదు. వాళ్ళకు రాజకీయాలలో పాల్గొనడానికి సీట్స్ రిసర్వేషన్ వున్నాయి. తెలంగాణ ప్రాంతంలో అదే సుగాలీలు, లంబాడీలు యింకా డినోటిపైడ్ వైబ్స్‌లో వున్నారు. దీనిని త్వరగా మార్పించి ఇక్కడ లంబాడీలను కూడ నోటిపైడ్ వైబ్స్‌లో చేర్చినట్లయితే యిక్కడ సీట్స్ రిజర్వేషన్‌లో వైబల్ సీట్ కంటెస్ట్ చేయడానికి వారికి అవకాశం వుంటుంది. ఇది చాల సంవత్సరాల నుంచి వస్తున్నది. దీనిపై తొందరగా కేంద్ర ప్రభుత్వాన్ని మూవ్‌చేసి, దానికి అమెండ్‌మెంట్స్ చేయిస్తారో ఏమి చేయిస్తారో చేయించి యిప్పటి లంబాడీలను కూడ వైబల్స్‌లో చేర్పించాలి. ఇటువంటి అవకాశాలు లేనందువల్ల వారు కాంపిటిషన్‌లో తట్టుకోలేకుండా యున్నారు. కనుక దానికొరకు ప్రయత్నం చేయవలసిన అవసరం యున్నదని మనవి చేస్తున్నాను. అక్కడక్కడ ఫారెస్టు లాండ్స్ వున్నాయి. వాటిని ఎక్విటిషన్ చేసినారు. ఆ భూములను ప్రభుత్వం దానంచేసి పుణ్యం కట్టుకుంటే మధ్య దళారీలు అమ్ముకొని వారు డబ్బులు కాజేస్తున్నారు కావలంటే నేను స్పెసిఫిక్ కేసస్ ఫారెస్టు మంత్రిగారికి వ్రాసి పంపిస్తాను. ఎక్కడెక్కడ ఏ భూములు ఏ విధంగా అమ్ముకుంటున్నారో, ఎంత డబ్బు కాజేస్తున్నారో ఆ విషయం తెలుపుతాను. పాపం వారికి కొనుక్కొన్న దానికన్న ఎక్కువ అవుతున్నది. పేరుకు అడవి భూములు, గైరాన్ భూములు. వాటికి అనైప్‌మెంటు అవుతున్నది సంతోషమే గాని వాస్తవంగా యెంత ఖర్చు అయింది. ఎవరెవరి దగ్గర కొన్నారు. ఎంత లంచాలు పెట్టినారు అని లెక్క తీసినట్లయితే కొన్నదానికి ఎక్కువగానే పడుతున్నది. అందులో సౌఖ్యం ఏమి కలగడం లేదు. it is not a vague allegation. ఒక ఎకరం, రెండు ఎకరాలు కాదు. పూర్తి ఎస్టేట్స్‌కు ఎస్టేట్స్, అమ్ముకొని డబ్బు కాజేస్తున్నారని చెప్పడానికి సిద్ధంగా యున్నాము. పైసిమ్ మినిస్టర్‌గారి 8 పాయింట్ ప్రొగ్రామ్ వున్నది. దానిపైన మనం ఆలోచన చేయవలసి వుంటుంది. సదుద్దేశ్యంతో పైమ్ మినిస్టర్‌గారు అష్టసూత్ర ప్రణాళిక ఏర్పాటు చేశారు. కాని దానినుంచి ప్రతిఫలం ఏమి లేదు. సంతృప్తి కలగలేదు. జరిగిన డెసిషన్స్ కమ్యూనికేట్ కాపడం లేదు. ఒకవేళ కమ్యూనికేట్ అయినప్పటికి దానిలో ఏమి రిలీవ్ వచ్చినదో కనపడడం లేదు. ఇప్పుడు పైసిమ్ మినిస్టర్స్ రెవ్యూకమిటీ ఎన్ని డెసిషన్స్ యిచ్చారు. ఎంతవరకు యింప్లిమెంట్ అయినాయి? Meetings may be held in good faith ఇంప్లిమెంటేషన్ ఫోర్షన్ మాత్రం తీసుకోవలసి వుంటుంది. పైసిమ్ రెవలప్‌మెంట్ కమిటికి ఒక రిపైర్ జడ్జిని వేసినాము. వారు మొదలు పెట్టిషన్స్ ఎక్‌టర్ టెయిన్ చేస్తున్నారు.

ప్రొపొజ్ చేస్తూ వ్రాసిన లెటర్స్‌కూడ వున్నాయి. I do not know how the decisions of the Bhargava Committee in all these matters is sacrosanct భార్గవ కమిటీ రెకమ్మండేషన్స్ రిజినల్ కమిటీకి రిఫర్‌చేసినట్లయితే, రిజినల్‌కమిటీ తన అభిప్రాయాన్ని ఇవ్వటానికి అవకాశముంటుంది.అదేవిధంగా ప్లాన్‌ఎలొకేషన్స్ విషయమున్నది. ఇప్పుడు తెలంగాణా సర్‌ప్లసెస్ రిలేజ్ చేస్తున్నామంటున్నారు. ఈ విషయంలో చాలామందికివున్న అభిప్రాయమేమిటంటే —normal funds plan గాని, non-plan గాని అవి freeze అయిపోయినవి, అందువల్లనే సర్‌ప్లసెస్ రిలీజ్ చెప్పడం జరుగుతున్నదని, ఇది సమంజసం కాదని మనవిజేస్తున్నాను అన్నిటికంటే ముఖ్యమైనది యిప్పుడు సీనరల్ కండిషన్స్ చెడిపోయినవి. ప్రభుత్వం చీప్ గ్రెయిన్ షాప్‌ద్వారాగాని, యితర చర్యలవల్లగాని, ఎంప్లాయిమెంట్ పోటెన్షియాలిటీని కల్పించడంవంటి చర్యలు శీఘ్రంగా తీసుకోవాలి. ఈక్వాజి గవర్నమెంటల్ పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌లోని స్టాటిస్టిక్స్ తెప్పించి వాటిలో ఈ రాష్ట్రంనందు ఎంతమంది వున్నారు; బయటివారు ఎంతమంది వున్నారు, ఆంధ్రులు ఎంతమంది, తెలంగాణావారు ఎంతమంది వున్నారు అనే వివరాలు తెప్పించాలి. Key posts అన్ని బయటవారు ఆక్రమించుకున్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఈ విషయం ఆలోచించాలి. ఆ ఫిగర్స్ తెప్పించి, పరిస్థితిని సరిజేయాలని మనవిజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) :— అధ్యక్ష, నరసారెడ్డిగారు ప్రవేశపెట్టిన అభినందన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. గవర్నరుగారి సందేశంలో దేశంలోని పరిస్థితులను, రాష్ట్రంలో జరుగుతున్నటువంటి కార్యక్రమాలనుగూర్చి తడమడం జరిగింది. అంతేగాక, ప్రాంతీయంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సూచించి, దేశంలో మనం అనుకున్న సోషలిస్టు వ్యవస్థా స్థాపనకు అవసరమైన కార్యక్రమాలను వీలింగా రూపొందించుకోవాలనే విషయాలనుకూడా యిందులో తడమడం జరిగింది. ప్రధానంగా యిప్పుడు దేశం యెటువంటి క్లిష్ట పరిస్థితిలో వున్నదో దాని నెవరూ మరచిపోయేదిలేదు. ఇటు పాకిస్తాన్ సైశాచిక కృత్యాలవలన, బంగ్లాదేశ్‌లో ఏర్పడిన పరిస్థితి, అక్కడ ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవకాశం లేకుండా చేసి, యాహ్యాఖాన్ నాయకత్వాన చేపిన అకృత్యాలు, వాటి ఫలితంగా భారతదేశంకూడా కొన్ని బాధలకు గురికావలసివచ్చిందని మనవిచేస్తున్నాను. అక్కడనుండి కోటిమంది దాకా నిరాశ్రీయులుగా వచ్చి మన దేశంలో చేరడం జరిగింది. దానివలన మన అభివృద్ధి కార్య క్రమాలన్నీ దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. ఈ డెమోగ్రాఫీస్‌ను భారతదేశం యెంతకాలం పోషించకలదనే విషయంకూడా వున్నది. దీనివలన మన అభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడడమే గాక, మొన్న యెన్నికలలో ప్రజలకు యిచ్చిన వాగ్దానాలు, పోషలిస్టు వ్యవస్థా స్థాపనకు సంబంధించి—యీ సమాజంలో వున్న వ్యత్యాసాలను తొలగించడానికి చేపట్టవలసిన కార్యక్రమాలన్నీ దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితులలో ప్రతి రాష్ట్రం, ప్రతి ప్రతినిధి, ప్రతి పౌరుడు కేంద్ర ప్రభుత్వం

తీసుకునే ప్రతి చర్యకు చేయూత నివ్వవలసివున్నది. ఈ విషయాలలో ప్రజలను ధైర్యవంతులుగా నడిపించవలసిన అవసరమున్నది. గవర్నరుగారు తమ ప్రసంగంలో ఈ అంశాన్ని తడమడం చాలా అభినందించే వలసినదిగా వున్నదని మనవి జేస్తున్నాను. అదే విధంగా, రాష్ట్రీ ఆంతరంగిక పరిస్థితులు తీసుకున్నప్పుడు—ప్రభుత్వం చేపట్టిన విధానా లైతే నేమి—సమాజంలో వున్నటువంటి పెద్ద తగ్గులు రూపు మాపడానికి చేపట్టిన కార్యక్రమాలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు, దోపిడీకి గురి అవుతున్న వర్గాలకు—వారి అభివృద్ధి కొరకు తీసుకున్న చర్యలు—వీటిని గూర్చికూడా వారు తడమడం జరిగింది. అదేవిధంగా, గాంధీగారు—స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దేశంలోని ప్రతి పౌరునికి వుండడానికి యిల్లు, తినడానికి తిండి, పని, ఆరోగ్యానికిముందు యీ కనీస కార్య క్రమాలు చేపట్టి, యీ కనీస అవసరాలు తీర్చడానికి ప్రప్రథమంగా—స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత జాతీయ ప్రభుత్వం ఆ సమస్యలను పరిష్కరించడానికి కంకణం కట్టుకోవాలని యే ఆశయంకొరకు వారు చెప్పారో ఆ ఆశయ సాధనకొరకు యీ రోజున తప్పనిసరిగా ప్రతి ఒక్కరికీ గృహవసతి కల్పించాలనే దృష్టితో కొన్ని కోట్ల రూపాయలు కేటాయించి, ఒక కార్పొరేషను ఏర్పాటు చేయడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—తిరిగి రేపు ఉదయం 8-30 గంటలకు సమావేశ మవుదాము.

(The House then adjourned till half past Eight of the clock on Wednesday, the 21st July, 1971.)